టాప్ న్యూస్




Follow: @ANNTELUGU
18-05-2025

# మహా పత్రిక

ANN తెలుగు

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 165 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## కంది రామచంద్రారెడ్డి
### వీకెండ్ అనాలసిస్

భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పతాకస్థాయికి వెళ్ళిన వేళ కాల్పుల విరమణకు కేంద్రం అంగీకరించడంపై దేశవ్యాప్తంగా విస్మయం వ్యక్తమైంది. యుద్ధం ఎవరూ కోరుకోరు.. అందరూ శాంతినే కాంక్షిస్తారు. కానీ ఈ విరమణ ప్రకటించిన విధానం, అమెరికా జోక్యం ప్రజలను షాక్ కు గురిచేసింది. మోదీనే విశ్వగురుగా భారత్ భావిస్తున్నతరుణంలో మోదీ అశక్తుడిలా, ట్రంప్ శక్తివంతుడిలా.. ప్రపంచ నాయకుడిలా ప్రవర్తించడం సహజంగా భారతీయులు నొచ్చుకునేలా చేసింది. కాల్పుల విరమణ అనంతరం ఇందిరాగాంధీ పేరు దేశవ్యాప్తంగా ట్రెండింగ్ లోకి మారింది. కేసీఆర్ కుటుంబంలో రాజకీయ ప్రకంపనలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా కల్వకుంట్ల కవిత రాజకీయ ప్రాధాన్యాన్ని గట్టిగా కోరుకుంటుండగా, తండ్రికి వ్యతిరేకంగా రాజకీయపార్టీ పెట్టే సాహసం చేస్తుందా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై ఎటూ తేల్చుకోలేని బిజెపి తమ పార్టీ పంచాయతీలు వదిలిపెట్టి.. ప్రతిరోజు పక్కింట్లో ఏం జరుగుతుందో తొంగిచూసి మరీ చెబుతోంది. గత కొద్దిరోజులుగా ఏలేటి మహేశ్వరరెడ్డి ప్రెస్ మీట్లన్నీ భవిష్యవాణి చుట్టే తిరుగుతున్నాయి.

**- తాజా రాజకీయాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**

ఎడిటోరియల్ పేజీ 4లో

# కవిత తగ్గేదెలే
# దేనికైనా రెడీ

## అమెరికా పర్యటనలో రోడ్ మ్యాప్

నా గమ్యం.. స్థానం ప్రజలే డిసైడ్ చేస్తారు

గౌరవం ఉన్న చోటే పనిచేస్తా.. ప్రజలు కోరుకుంటే ఏదైనా జరగొచ్చు

తెలంగాణ లక్ష్యమే అందరికీ ఫలాలు.. అవి అందలేదనే ఆవేదన

సన్నిహితులతో కవిత.. కొత్తపార్టీకైనా సై



ప్రజలే ఎజెండాగా ముందుకు సాగాలని కల్వకుంట్ల కవిత డిసైడ్ అయ్యారు. కవిత తెలంగాణ జాగృతి, సాంస్కృతిక ఉద్యమాన్ని తానే స్వంతంగా నిర్మించుకున్నారు. రాజకీయంగా అవకాశం ఇవ్వలేని పరిస్థితుల్లో తనను తాను నిరూపించుకునేందుకు కవిత నిర్మించిన బాటలో తర్వాత అనేకమంది వచ్చారు. బతుకమ్మ పాటలు తిరిగి వెలుగులోకి తెచ్చి.. జిల్లాల్లో ఆటలు పెట్టి ఉద్వేగం తీసుకొచ్చారు. ఆ తర్వాత అనివార్యంగా కవిత రాజకీయ ప్రవేశాన్ని అంగీకరించాల్సిన పరిస్థితిని కల్పించారు. కవిత ఎపుడూ తనను తాను నమ్ముకున్నారు.. నిరూపించుకున్నారు అని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. గత కొద్దిరోజులుగా కవితకు ఎదురవుతున్న అవమానాలపై స్వయంగా ఆమే కుండబద్దలు కొట్టారు. ఎవరు చేయిస్తున్నారో తెలుసు.. సమయం వచ్చినపుడు అన్నీ చెబుతా అని కవిత తేల్చిచెప్పారు. **- మహా, హైదరాబాద్**

వివరాలు 2లో

# కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

## వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం

కార్పొరేట్ కంపెనీలు రూ.16 లక్షల కోట్ల అప్పు ఎగ్గొట్టి పోయారు

ఆడబిడ్డలకు అప్పు ఇస్తే రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహ చెల్లిస్తున్నారు

అంబానీ, అదానీతో పోటీపడేలా తెలంగాణ మహిళలకు ప్రోత్సాహం: సీఎం రేవంత్

వీహబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం ప్రారంభించిన ముఖ్యమంత్రి

ఆర్థిక శాస్త్ర నిపుణుడు అభిజిత్ బెనర్జీతో సీఎం భేటీ




**హైదరాబాద్, మహా:** దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారని, కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారని తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ తమ ఆడబిడ్డల సొంతం అని పేర్కొన్నారు. ఫిల్మ్‌నగర్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం జరిగిన వి హబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

మిగతా 3లో

## నెలాఖరులో బీఆర్ఎస్‌లో చీలిక

వివరాలు 3లో



## శ్రీధర్ బాబుకు రిలీఫ్

- కాళేశ్వరం భూసేకరణకు సంబంధించిన కేసు కొట్టివేత
- ఆయనతో పాటు మరో 13 మందిపై కూడా..
- ఇది ప్రజా విజయం.. రైతుల విజయం: మంత్రి హర్షం

వివరాలు 2లో

# దేశంలోనే ఫస్ట్ టైమ్

## అనాథలకు ఆరోగ్యశ్రీ కార్డులు

### రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం

త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డుల పంపిణీ

మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మహా:**

అనాథ పిల్లలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే తొలిసారి అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశామని, త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర శనివారం టూరిజం ప్లాజా హోటల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అనాథ, నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖలో విప్లవాత్మక మైన నిర్ణయాలు అనాథ పిల్లలకు ప్రభుత్వమే కుటుంబమని మంత్రి వ్యాఖ్యానించారు.

మిగతా 2లో

# తిరంగా విజయ యాత్ర

## టెర్రరిజం, పీవోకేపైనే చర్చలు

ఏ దేశ మధ్యవర్తిత్వం అవసరం లేదు

**భారత్ ఎప్పుడూ ఏ దేశంపై దాడి చేయలేదు**

టెర్రరిస్ట్ స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్‌లో టెర్రరిస్ట్ లేకుండా చేయాలి: మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు

భారత్ వైపు చూస్తే అంతం చేస్తాం: డీకే అరుణ

తిరంగా యాత్రకు మంచి స్పందన.. భారీగా తరలివచ్చిన సెలబ్రెటీలు

03



## త్వరలోనే క్యాబినెట్ విస్తరణ

ఈ నెలాఖరులో లేదా జూన్ ఫస్ట్ వీక్‌లో ఖాయం

ముఖ్యమంత్రి మార్పు అంటూ ప్రతిపక్షాల ఫేక్ ప్రచారం

వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ కనపడదు..

కేటీఆర్, హరీశ్, కవిత మధ్య పోరు

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వక్రీకరించారు

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

02






గ్రామీణ నిరుద్యోగ యువతి మరియు యువకులు

హెల్త్‌కేర్, ఫార్మసీ & లైఫ్ సైన్సెస్‌లో ఉచిత శిక్షణ

ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్, ఐటీ-ఐటీఈఎస్

కమ్యూనికేటివ్ & స్పోకెన్ ఇంగ్లీష్, ఐటీ నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్ & వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

జె & జె హాట్‌మ్యాక్స్ ( ప్రై ) లిమిటెడ్,

ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి విభాగం కింద

డిడియు - జికెవై (దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన)

| కోర్సు | కాల పరిమితి | విద్యార్హత | వయస్సు |
|---|---|---|---|
| 1. ఐటి కస్టమర్ కేర్ | 90 రోజులు | ఎస్ ఎస్ సి పాస్ | 18-30 సం॥లు |
| 2. ఫార్మసీ ఎగ్జిక్యూటివ్ | 90 రోజులు | ఎస్ ఎస్ సి పాస్ | 18-30 సం॥లు |

విజయవంతంగా కోర్స్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ సర్టిఫికేట్ అందించబడుతుంది.

జతపరిచిన పత్రములు :-

1. పాస్‌పోర్టు ఫోటోలు - 6
2. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ
3. ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ
4. రేషన్ కార్డు జిరాక్స్ కాపీ
5. ఆదాయం & కుల ధృవీకరణ సర్టిఫికెట్

100% ప్లేస్‌మెంట్ గ్యారంటీ

ఉచిత శిక్షణ, వసతి & భోజన సౌకర్యం కలదు.

దయచేసి సంప్రదించండి

జె & జె హాట్‌మ్యాక్స్ ( ప్రై ) లిమిటెడ్.

25-23, శ్రీ కృష్ణ కాంప్లెక్స్, బీరంగూడ కమాన్ దగ్గర, వాటర్ ట్యాంకర్ ఎదురుగా, ఐసిఐసిఐ లాంబార్డ్ పైన, అశోక్ నగర్, లింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ 502032.

Contact : 8374605708 / 7013288293












# గచ్చిబౌలిలో అందాల భామల ఆటలు

## మొత్తం 10 ఈవెంట్‌లలో పోటీలు నిర్వహణ

పాల్గొన్న 109 దేశాలకు చెందిన సుందరీమణులు

యోగ నమస్కారం, బాడ్మింటన్, షాట్ పుట్,

బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, షటిల్ వంటి ఈవెంట్స్

క్లైమాక్స్‌లో జుంబా డాన్స్‌తో గచ్చిబౌలి స్టేడియంలో హోరు

అనంతరం రామోజీ ఫిల్మ్ సిటీ సందర్శన

గంధం పూసి, పన్నీరు చల్లి చిత్రనగరిలోకి ఆహ్వానం

తేనీటి విందు.. అట్టహాసంగా ఫొటో గ్యాలరీ, షాపింగ్

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ నగర ఖ్యాతి గ్లోబల్ స్థాయిలో మార్మోగేలా 72వ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు రోజుకో ప్రసిద్ధ ప్రాంతాన్ని సందర్శిస్తున్న సంగతి తెలిసిందే. శనివారం పోటీల్లో భాగంగా గచ్చిబౌలి స్టేడియంలో అందాల పోటీలలో పాల్గొన్నారు. మొత్తం 10 ఈవెంట్ లలో పోటీలు నిర్వహించారు. 109 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ ఆటల పోటీల్లో పాల్గొన్నారు. రోలర్ స్కేటింగ్, యోగ నమస్కారం, బాడ్మింటన్, షాట్ పుట్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, షటిల్, ఫిట్ నెస్ రన్ పోటీలలో పాల్గొన్నారు. ప్రత్యేకించి జుంబా డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన వివిధ క్రీడా పోటీల్లో అమెరికన్, కరీబియన్ ,ఆఫ్రికా, యూరప్,ఆసియా, ఓషియానియా టీంలుగా విడిపోయి పార్టిసిపేట్ చేశారు. మిస్ ఎస్టోనియా ఎలిస్ రాండ్మా పోటీల్లో స్వర్ణం గెల్చుకుని చరిత్ర సృష్టించారు. 1999 తర్వాత ఆమె దేశం తర్వాతి రౌండ్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. మిస్ వరల్డ్ మార్టినిక్ ఆరేలీ జోచిమ్ కు రజతం, మిస్ వరల్డ్ కెనడా ఎమ్మా మోరిసన్ కాంస్యం దక్కించుకున్నారు.

**రామోజీ ఫిల్మ్ సిటీ సందర్శన..**

సాయంత్రం ప్రఖ్యాతగాంచిన రామోజీ ఫిల్మ్ సిటీని ప్రపంచ సుందరీమణులు సందర్శించారు. వివిధ దేశాలకు చెందిన 108 మందితో కూడిన అందాలభామల బృందం ఫిల్మ్ సిటీకి వెళ్లారు. ముందుగా ఎంట్రన్స్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ సైనేజ్ వద్ద అందాలభామలు గ్రూప్ ఫొటో దిగారు. విదేశీ భామలకు రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రతినిధులు, అధికారులు సంప్రదాయ పద్ధతిలో ఘనస్వాగతం పలికారు. తెలుగు వారి సంప్రదాయపద్ధతిలో గంధం పూసి, పన్నీరు చల్లి చిత్రనగరిలోకి ఆహ్వానించారు. అనంతరం ఫిల్మ్‌సిటీ అందాలను తిలకిస్తూ విదేశీ ముద్దుగుమ్మలు మైమరిచిపోతున్నారు. కనువిందు చేసే కమనీయ కట్టడాలు, ప్రకృతి రమణీయతకు నెలవైన రామోజీఫిల్మ్ సిటీలో భామలు సందడి చేశారు.

**తేనీటి విందు..**

అనంతరం ప్రత్యేక బస్సుల్లో రామోజీ ఫిల్మ్ సిటీ లోపలికి చేరుకున్న ముద్దుగుమ్మలు పర్యాటక నగరి అందాలు చూసి మంత్ర ముగ్ధులైపోయారు. తార, సితార హోటళ్లు, ఏంజెల్ ఫౌంటెన్, హవా మహల్, నర్తకి గార్డెన్, పామ్ స్ట్రీట్ అందాలను వీక్షిస్తూ పీఎస్‌టీ కన్వెన్షన్ హాల్‌కు చేరుకున్నారు. పీఎస్‌టీ కన్వెన్షన్ హాల్ వద్ద బ్యాండ్‌తో ముద్దుగుమ్మలకు స్వాగతం పలికారు. ఫిల్మ్ సిటీ ప్రతినిధులు వారి కోసం తేనీటి విందు ఏర్పాటు చేశారు. ప్రిన్స్ స్ట్రీట్ కన్వెన్షన్ హాల్ నుంచి ప్రత్యేక బస్సుల్లో బాహుబలి సెట్ వద్దకు చేరుకున్న ప్రపంచ సుందరీమణులు మాహిష్మతి సామ్రాజ్య అందాలను వీక్షించారు. బాహుబలి చిత్రం కోసం ఏర్పాటు వివిధ రకాల సెట్టింగ్‌లను ఎంతో ఆసక్తిగా తెలుసుకున్నారు. అక్కడే గ్రూప్ ఫోటో దిగి షాపింగ్ చేశారు. బాహుబలి సినీ నేపథ్యంలో ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శన వారిని మరింత ఆకట్టుకుంది.

# కవిత తగ్గేదెలే




**మహా, హైదరాబాద్**

ప్రజలే ఎజెండాగా ముందుకు సాగాలని కల్వకుంట్ల కవిత డిసైడ్ అయ్యారు. కవిత తెలంగాణ జాగృతి, సాంస్కృతిక ఉద్యమాన్ని తానే స్వంతంగా నిర్మించుకున్నారు. రాజకీయంగా అవకాశం ఇవ్వలేని పరిస్థితుల్లో తనను తాను నిరూపించుకునేందుకు కవిత నిర్మించిన బాటలో తర్వాత అనేకమంది వచ్చారు. బతుకమ్మ పాటలు తిరిగి వెలుగులోకి తెచ్చి.. జిల్లాల్లో ఆటలు పెట్టి ఉద్వేగం తీసుకొచ్చారు. ఆ తర్వాత అనివార్యంగా కవిత రాజకీయ ప్రవేశాన్ని అంగీకరించాల్సిన పరిస్థితిని కల్పించారు. కవిత ఎపుడూ తనను తాను నమ్ముకున్నారు.. నిరూపించుకున్నారు అని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. గత కొద్దిరోజులుగా కవితకు ఎదురవుతున్న అవమానాలపై స్వయంగా ఆమే కుండబద్దలు కొట్టారు. ఎవరు చేయిస్తున్నారో తెలుసు.. సమయం వచ్చినపుడు అన్నీ చెబుతా అని కవిత తేల్చిచెప్పారు. ఇటీవల కాలంలో కవిత కార్యకలాపాలు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. పార్టీ కంటే ఎంతో ముందుగానే ఆలోచించి.. కార్యక్రమాలు నిర్వహించడంలో ఆమె దిట్ట. బిసి రిజర్వేషన్లకు సంబంధించిన అంశం ఎవరూ ఊహించనపుడే కవిత డిమాండ్ చేసి ముందువరుసలో నిలిచారు. గతంలోనూ అనేక డిమాండ్లను కవిత ముందుకు తీసుకువచ్చినపుడు.. ఎగతాళి చేసిన వారే తర్వాత కోరస్ పాడారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. తెలంగాణ లక్ష్యమే అందరికీ ఫలాలు కాగా, అవి అందరికీ అందలేదని.. రైతులకు రైతుబంధు ఇస్తే భూమి లేనోళ్ళకు ఏమిచ్చారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేయడం సంచలనంగా మారింది. వ్యూహచాతుర్యం, మొండిగా లక్ష్యం సాధించేవరకు విశ్రమించకుండా పోరాడడం కవిత నైజమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. సమయం వచ్చినపుడు చెబుతా.. అంటూ కవిత చేసిన వ్యాఖ్యలు గులాబీపార్టీలో సరికొత్త తుఫాన్ కు కారణం కాగా, స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కవిత కోరుకుంటున్నట్లుగా తెలుస్తోంది. తన గమ్యం, తన స్థానం ప్రజలే డిసైడ్ చేస్తారని కవిత చెబుతున్నారు. ప్రచారం జరుగుతున్నట్లు కవిత కొత్త రాజకీయ పార్టీ పెడతారా? లేక కవిత స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించి ప్రాధాన్యమిస్తారా? లేక ఇతర పార్టీల్లో చేరే అవకాశముందా? అమెరికా పర్యటనలో కవిత రాజకీయ అడుగులపై రోడ్ మ్యాప్ ఖరారయ్యే అవకాశముందనే చర్చ మాత్రం జరుగుతోంది. ప్రస్తుతం కవిత నిజామాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీగా ఉన్నారు.

# త్వరలోనే క్యాబినెట్ విస్తరణ

## ఈ నెలాఖరులో లేదా జూన్ ఫస్ట్ వీక్‌లో ఖాయం

- ముఖ్యమంత్రి మార్పు అంటూ ప్రతిపక్షాల ఫేక్ ప్రచారం
- వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ కనపడదు..
- కేటీఆర్, హరీశ్, కవిత మధ్య పోరు
- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వక్రీకరించారు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**నిజామాబాద్, మహా:** తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వివిధ సమీకరణాల వల్ల రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ ఆలస్యం అవుతుందని చెప్పారు. ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని ఆయన తాజాగా స్పష్టంగా చేశారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి క్యాబినెట్ బెర్త్ ఖాయమంటూ ఇటీవల మంత్రి జూపల్లి వ్యాఖ్యానించారు. దీంతో విస్తరణ అంశం మళ్లీ తెరమీదకు వచ్చింది. ఈ అంశంపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. శనివారం ఆయన నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంలోని మంత్రులు అంతా కలిసే ఉన్నారని, ప్రభుత్వంపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణలో కొంతమేర జాప్యం జరుగుతున్న మాట వాస్తవమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ విధివిధానాలపై బీజేపీ, బీఆర్ఎస్‌లు మాట్లాడే అవసరం లేదని అన్నారు.

**బీఆర్ఎస్, బీజేపీ ఫేక్ ప్రచారం చేస్తున్నాయి..**

తెలంగాణలో పాలన మంచిగా సాగుతుందని, ముఖ్యమంత్రి మార్పు అంటూ బీఆర్ఎస్, బీజేపీలు విష ప్రచారం చేస్తున్నాయని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడిన మాటలను వక్రీకరించారని, సోషల్ మీడియాలో ఆమె వ్యాఖ్యలను వేరే విధంగా వక్రీకరించారని అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో కేసు పెడతామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న విధానాన్ని తెలంగాణలో అమలు చేస్తామని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ కూర్పు ఈ నెల 26, 27 తేదీల్లో ఖరారయ్యే అవకాశం ఉందని అన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ఆరోపించారు. ఉనికి కోసమే బీఆర్ఎస్ నేతల ఆరాటం అని, ఆ పార్టీ నేతలు కవిత, కేటీఆర్, హరీశ్ రావుల మధ్య పోరు నెలకొందని కామెంట్స్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ కనపడదంటూ ఆయన జోస్యం చెప్పారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణం, మహిళలకు కాంగ్రెస్‌లో ఉన్న ప్రాధాన్యం మరే పార్టీలో లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# శ్రీధర్ బాబుకు రిలీఫ్

## కాళేశ్వరం భూసేకరణకు సంబంధించిన కేసు కొట్టివేత

**ఆయనతో పాటు మరో 13 మందిపై కూడా..**

**ఇది ప్రజా విజయం.. రైతుల విజయం: మంత్రి హర్షం**



**మహా:** మంత్రి శ్రీధర్ బాబుకు రిలీఫ్ దక్కింది. కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరఫున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు. ‘ కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతి పత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది. తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేద రైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించుకున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందే’ అని అన్నారు.

# దేశంలోనే ఫస్ట్ టైమ్



(మొదటిపేజీ తరువాయి)

తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ చేరదీయడం కనీస బాధ్యత, మానవత్వం జోడించి అనాధ పిల్లలు ఆత్మ విశ్వాసంతో అడుగులు ముందుకు వేసేలా ఆటలు పాటలు చదువులో అగ్రభాగాన ఉండేలా కృషి చేయాలన్నారు. దేశంలోనే మొదటిసారిగా హైదరాబాద్ లో 2200 అనాథ, నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు అందజేసి సర్కారు తన ఉదారతను చాటుకుంటుందన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అనాథ, నిరాశయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను అందిస్తామని, వారి సంక్షేమం కోసం పని చేస్తామని తెలిపారు.

**రాష్ట్రంలోనే తొలిసారిగా..**

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అనాథ పిల్లలకు కుల ధృవీకరణ, ఆధార్ ఇప్పటికే అందజేశామని జిల్లాలో అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించటం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. అనాథ పిల్లలకు అండగా ఉంటూ, వారిలో మనోధైర్యాన్ని కలిగించి, వారి జీవిత లక్ష్యం వైపు వెళ్లేలా మహిళా సంక్షేమ శాఖ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా హైదరాబాద్ జిల్లాలోని అనాథ, నిరాశ్రయులైన పిల్లలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని అభినందించారు. హైదరాబాద్ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా కూలీల పిల్లలకు అల్పాహారం అందించే దిశగా ప్రభుత్వం పరిశీలన చేస్తుందని, త్వరలోనే ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు.

# నెలాఖరులో బీఆర్ఎస్‌లో చీలిక

## హరీశ్ రావు నేతృత్వంలో ఆ పార్టీ చీలిక

తండ్రీ, కొడుకు, కూతురు, అల్లుడు మధ్య విబేధాలు

పార్టీలో కేటీఆర్‌దే పెత్తనం.. కవిత, హరీశ్ డమ్మీ

కొడుకుకు అన్నీ కట్టబెట్టడంపై ఇద్దరు నేతలు అసంతృప్తి

కేటీఆర్ ఫారిన్ టూర్‌కి వెళ్లగానే బీఆర్ఎస్‌లో చీలిక రాబోతోంది

మీడియా చిట్‌చాట్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్



**హైదరాబాద్, మహా:** బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో నాలుగు స్తంభాలాట నడుస్తోందని వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీశ్ రావు నేతృత్వంలో బీఆర్ఎస్ చీలిక దిశగా అడుగులు వేస్తోందన్నారు. పదిమంది ఎమ్మెల్యేలు వెళ్లిపోతే బీఆర్ఎస్ఎల్పీ చీలిపోతుందన్నారు. తండ్రీ, కొడుకు, కూతురు, అల్లుడు మధ్య విబేధాలు ఉన్నాయని తెలిపారు. రజితోత్సవ సభలో కేటీఆర్‌దే పెత్తనమని, కవిత, హరీశ్ రావులకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదని, వారిద్దరూ డమ్మీగా మిగిలారని ఎద్దేవా చేశారు. వివిధ కారణాలతో కేసీఆర్ క్రియాశీలకంగా ఉండటం లేదని, సభలో కూడా అంత యాక్టీవ్‌గా లేరన్నారు. తన తరువాతి బీఆర్ఎస్ చీఫ్ కేటీఆర్ అని పరోక్షంగా ఇండికేషన్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. డీఫాల్ట్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ కొనసాగుతున్నారని, కేసీఆర్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారన్నారు. సభలో తండ్రీకొడుకులు కీలకంగా వ్యవహరించారని అన్నారు. కవిత, హరీశ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. కవిత ఒంటరి అయ్యిందని, ఆదిపత్య పోరు తారా స్థాయికి చేరిందని పేర్కొన్నారు. కవిత తీసుకున్న తెలంగాణ తల్లి మార్పు, పూలే విగ్రహం ఏర్పాటుకు పార్టీ నుంచి మద్దతు రాలేదన్నారు. మహిళా సమానత , సామాజిక తెలంగాణ సాధన అంశంలో బీఆర్ఎస్ విఫలమైందన్న వ్యాఖ్యలు వ్యూహాత్మకమే అని వెల్లడించారు. పదవులు, ఆస్తులు అన్నీ కేటీఆర్‌కేనా అంటూ లేఖాస్త్రంలో కవిత తిరుగుబాటు చేశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనపై కవిత విమర్శలు చేస్తున్నారని, కేసీఆర్‌కు రాసిన లేఖ త్వరలోనే బయటపెట్టే అవకాశం ఉందని ఆయన అన్నారు.

**కేటీఆర్ ఫారిన్ టూర్‌లోకి..**

ఉద్యమంలో జాగృతి కృషి ఉందని, వాస్తవాలు బయట పెట్టాలని కవిత అనుకుంటున్నట్లు ఏలేటి మహేశ్వర్ రెడ్డి చెప్పారు. కేటీఆర్‌కే అన్ని ఇస్తుండటంతో కవిత తిరుగుబాటు జెండా ఎగురవేశారన్నారు. తనను రాజకీయంగా అణిచి వేసేందుకు కేటీఆర్ కుట్ర చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. మేడే రోజు తండ్రి పాలనా వైఫల్యాలు ఎండగట్టినట్లు చెప్పారు. తనను రెచ్చగొడితే మరింత రెచ్చిపోతానని చెప్పడం ఆమెలోనే ఆవేదన బయటపడిందన్నారు. బీఆర్ఎస్‌లో ఒకే పవర్ సెంటర్ ఉండాలని కేటీఆర్ అభిమతమని తెలిపారు. జగన్, షర్మిల తరహాలోనే కేటీఆర్‌కు కవిత తయారైనట్లు తెలిపారు. సొంత ఎజెండా పెట్టుకుని పని చేయకూడదని కేటీఆర్ చెప్పడం ఇందుకు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్‌పై విమర్శలు చేసిన వెంటనే హరీశ్ రావు మీడియా సమావేశం వెనక కేసీఆర్ హస్తం ఉందన్నారు. బీఆర్ఎస్‌ను చీల్చడం రేవంత్ రెడ్డితో కాలేదని, అందుకే హరీశ్‌ను అడ్డం పెట్టుకొని తన పంతం నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఫారిన్ టూర్‌లోకి వెళ్లగానే బీఆర్ఎస్‌లో చీలిక రాబోతోందంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఈ నెలాఖరులోగా లేదా మొదటి వారంలో చీలిక వస్తుందన్నారు. చీలిక కోసం తెరవెనుక జరగాల్సిన తంతు రేవంత్ రెడ్డి సహకారంతో హరీశ్ రావు, కవితలు చేస్తున్నట్లు సమాచారం ఉందని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

# తిరంగా విజయ యాత్ర

## టెర్రరిజం, పీవోకేపైనే చర్చలు

## ఏ దేశ మధ్యవర్తిత్వం అవసరం లేదు

### భారత్ ఎప్పుడూ ఏ దేశంపై దాడి చేయలేదు



టెర్రరిస్ట్ స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్‌లో టెర్రరిస్ట్ లేకుండా చేయాలి: మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు

భారత్ వైపు చూస్తే అంతం చేస్తాం: డీకే అరుణ

తిరంగా యాత్రకు మంచి స్పందన.. భారీగా తరలివచ్చిన సెలబ్రెటీలు

**హైదరాబాద్, మహా:**

పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశంపై తప్పితే పాకిస్తాన్ తో చర్చలు అనవసరమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన తిరంగా యాత్రను నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ తో సైన్యానికి సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. కాగా తిరంగా యాత్రకు భారీ స్పందన వచ్చింది. పార్టీలకతీతంగా నగరవాసులతో పాటు సెలబ్రెటీలు సైతం హాజరయ్యారు. ఆర్మీ రిటైర్డ్ అధికారులు, యువత, విద్యార్థులు, కరాటే విద్యార్థులు, ఎన్ సీసీ కేడెట్స్, మహిళా సంఘాలు, బ్రాహ్మ కుమారీస్, విద్యార్థులు, బీజేపీ శ్రేణులు విస్తృతంగా అక్కడికి చేరుకున్నారు. భారత్ మతాకి జై నినాదాలతో ట్యాంక్ బండ్ పరిసరాలు మార్మోగాయి. వచ్చిన వారందరితో ట్యాంక్ బాండ్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకయ్య నాయుడు హాజరై మాట్లాడారు. టెర్రరిస్ట్ స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు ఆయన సెల్యూట్ చేశారు. భారత్.. శాంతి కోరుకునే దేశమని పేర్కొన్నారు. భారత్ ఎప్పుడూ ఏ దేశంపై దాడి చేయలేదని వివరించారు. ప్రధాని మోడీ సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలని ఆయన కొనియాడారు. పాకిస్తాన్‌తో స్నేహంగా ఉండేందుకు ప్రయత్నం చేశామని, కానీ ఆ దేశం ఉగ్రవాదులను పెంచి పోషిస్తోందని విమర్శలు చేశారు.

**వదిలిపెట్టేది లేదు..**

మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. తిరంగా యాత్రను పాకిస్తాన్ అధ్యక్షుడు చూసి కలవరాని గురవ్వడం ఖాయమని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీని చూసి టెర్రరిస్టులకు భయం మొదలైందన్నారు. హైదరాబాద్ లో టెర్రరిస్ట్ బ్లాస్ట్ లో బీజేపీ కార్యకర్తలు చనిపోయారని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికీ హైదరాబాద్‌లో టెర్రరిస్ట్, స్లీపర్ సెల్స్ ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఒక్క టెర్రరిస్ట్ లేకుండా తరమివేయాలని కోరారు. అనంతరం రాజ్యసభ సభ్యులు అర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెరిగాయని కొనియాడారు. దేశ సైనిక సామర్థ్యం శక్తిని చూసి ప్రపంచం నివ్వెరపోయిందన్నారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. భారత్ వైపు చూస్తే పాకిస్తాన్ దేశం మిగలదనేలా ప్రధాని మోడీ సంకేతాలిచ్చారని పేర్కొన్నారు. ఉగ్రవాదులు దేశం వైపు కన్నెత్తి చూస్తే వారిని వదిలిపెట్టేది లేదనేలా సైనికులు సత్తా చాటారని కొనియాడారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను డిస్టర్బ్ చేసే కుట్ర జరిగిందని, భారత్ కు తన కాళ్లపై తాను నిలబడే శక్తి ఉందని వివరించారు. ప్రపంచంలో భారత్ ను అజేయ శక్తిగా నిలిపేందుకు మోడీ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. వీర జవాన్ మురళీ నాయక్‌కు ఈటల నివాళులర్పించారు.



**స్లీపర్ సెల్స్ ను గుర్తించాలి..**

బీజేపీ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. భారతదేశం వైపు కన్నెత్తి చూస్తే మీ దేశం మిగలదని మన సైనికులు సంకేతం ఇచ్చారు. ఉగ్రవాదులను, దుండగులను ఐక్యతతో అంతం చేస్తామని తేల్చి చెప్పారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాకిస్తాన్ కు ఖబర్దార్ బిడ్డ అంటూ సంకేతాలు ఇచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీది, భారత సైన్యానిది అన్నారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉగ్రవాద సంస్థ భారత్ వైపు కన్నెత్తి చూసేందుకు భయపడేలా మోడీ బదులిచ్చారన్నారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. బయటి శత్రువులను ఎలాగూ గుర్తిస్తామని, భాగ్యనగరంలో ఉన్న స్లీపర్ సెల్‌స్‌ను గుర్తించాలని ఆయన కోరారు. యుద్ధం ఆపకుండా ఉండాల్సిందని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, ఈ సన్యాసులందరినీ ఒక్క నెల బోర్డర్‌లో డ్యూటీ చేయించాలని ఆయన వ్యాఖ్యానించారు. సైన్యం ఆవేదన వారికి తెలియదని ఆయన వ్యాఖ్యానించారు.

# కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

## వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం

కార్పొరేట్ కంపెనీలు రూ.16 లక్షల కోట్ల అప్పు ఎగ్గొట్టి పోయారు

ఆడబిడ్డలకు అప్పు ఇస్తే రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహ చెల్లిస్తున్నారు

అంబానీ, అదానీతో పోటీపడేలా తెలంగాణ మహిళలకు ప్రోత్సహిస్తాం: సీఎం రేవంత్

వీహబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం ప్రారంభించిన ముఖ్యమంత్రి

ఆర్థిక శాస్త్ర నిపుణుడు అభిజిత్ బెనర్జీతో సీఎం భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించామని అంటూ వారు సమర్థవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇండియా, చైనా యుద్ధం జరిగినపుడు 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగిన సమయంలో ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని గుర్తు చేశారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని చెప్పారు. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్‌దని ఉద్ఘాటించారు రేవంత్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం తెలిపారు.

**నేను నమ్ముతున్నా**

ఇక స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నామని గుర్తు చేశారు. ఆడబిడ్డలను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ విధానమన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా కల్పించామని పేర్కొన్నారు. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలు వారికే అప్పగిస్తున్నామన్నారు. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్‌స్‌ను కేటాయించామని వెల్లడించారు.. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని తాను నమ్ముతున్నానని అన్నారు.




**ఆదాయం పెంచే మార్గాలు చెప్పండి**

ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. అప్పులు, ఆర్థిక పరిస్థితులపై డిస్కషన్ చేశారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్‌కు ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్‌మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు.





# చిక్కుల్లో టబు, సోనాలిబింద్రే

## సవాల్ చేసిన రాజస్థాన్ ప్రభుత్వం.. విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు





**రాజస్థాన్, మే 17:** కృష్ణ జింకల కేసు బాలీవుడ్ తారలను వెంటాడుతోంది. రాజస్థాన్ సర్కార్ పట్టుదలతో మరోసారి చిక్కుల్లో పడ్డారు. బాలీవుడ్ నటీనటులు సైఫ్ అలీఖాన్, టబు, నీలం, సొనాలీ బింద్రేలను నిర్దోషులుగా తేల్చుతూ కింద కోర్టు ఇచ్చిన తీర్పును రాజస్థాన్ ప్రభుత్వం ఇటీవల సవాల్ చేసింది. దీనిపై హైకోర్టును ఆశ్రయించింది. ఈ అభ్యర్థనను విచారణకు స్వీకరించిన ఉన్నతన్యాయస్థానం ఇదే వ్యవహారంలో పెండింగ్‌లో ఉన్న మిగతా పిటిషన్లతో కలిపి దీన్ని విచారిస్తామని తెలిపింది. తదుపరి విచారణను జూలై 28కి వాయిదా వేసింది. 1998 అక్టోబర్ 1న హమ్ సాత్ సాత్ హే షూటింగ్ సమయంలో జోధ్‌పూర్ పరిసర ప్రాంతాల్లో బాలీవుడ్ తారలు కొందరు కృష్ణ జింకలను వేటాడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే దీనిపై బాలీవుడ్ నటులు సల్మాన్ ఖాన్, సైఫ్ అలీఖాన్, టబు, నీలం, సోనాలీ బింద్రేతో పాటు స్థానికుడు దుష్యంత్ సింగ్‌లపై కేసు నమోదు అయ్యింది. అనంతరం విచారణ జరిపిన జోధ్‌పూర్ ట్రయల్ కోర్టు 2018 ఏప్రిల్ 5న నటుడు సల్మాన్ ఖాన్‌ను దోషిగా తేలుస్తూ ఐదేళ్లు జైలు శిక్ష విధించింది. అదే సమయంలో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సైఫ్ అలీఖాన్, టబు, సొనాలీ బింద్రే, దుష్యంత్ సింగ్‌లను తగిన ఆధారాలు లేకపోవడంతో నిర్దోషులుగా విడుదల చేసింది. వీరిని నిర్దోషులుగా విడుదల చేయడంపై రాజస్థాన్ ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించిన విచారణను జూలై 28న రాజస్థాన్ హైకోర్టు.. సల్మాన్ శిక్షపై ఆయన వేసిన అపీల్‌తో పాటు ఇతర నటులపై ప్రభుత్వ అప్పీల్‌ను కూడా విచారించనుంది. దాదాపు 25 సంవత్సరాలుగా న్యాయస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ శిక్షకు సంబంధించిన వ్యవహారం సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది.

# హరీశ్ పార్టీ పెడతారని ప్రచారం

## బుజ్జగించడానికి కేటీఆర్ ఆయన ఇంటికి

- ప్రమోషన్, డీఏలు ఇవ్వలే.. ఉద్యోగులు ఇప్పుడు గుర్తుకొచ్చరా?
- దుష్ప్రచారాలతో ఉద్యోగులను తప్పుదోవ పట్టించవద్దు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, మహా:** హరీశ్ రావు బీఆర్ఎస్‌ను వీడనున్నారని వార్తలు వస్తున్నాయని, ఆయనను బ్రతిమిలాడేందుకే కేటీఆర్ ఇంటికి వెళ్లారనే ప్రచారం జరుగుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం ప్రతిదాన్ని రాజకీయం చేయడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. అధికారంలో ఉండగా ఉద్యోగుల సమస్యలు ఏనాడు పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీకి అధికారం దూరం కాగానే అధికారుల సమస్యలు గుర్తుకు వచ్చాయా ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాల మాజీ నేతలతో కేటీఆర్, హరీశ్ రావు భేటీపై స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి పరిష్కరిస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులను రెచ్చగొడ్డం వారిలో చీలిక తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సుముఖంగా ఉందని ఐఏఎస్ అధికారులతో కమిటీని సైతం ఏర్పాటు చేసిన తర్వాత కూడా ప్రతిపక్షానికి ఈ ఆందోళన దేనికని నిలదీశారు. గతంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేసినప్పుడు కేసీఆర్ ఎలా వ్యవహరించారో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఆనాడు కేసీఆర్ వైఖరి వల్ల 45 మందికి పైగా ఆర్టీసీ కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆనాడు ఈ ఉద్యోగ సంఘాల మాజీ నేతలు ఎందుకు పెదవి విప్పలేదని ప్రశ్నించారు. హరీశ్ రావు, కేటీఆర్ వ్యవహారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన విషయం, అది మాకు అవసరం లేదన్నారు. అధికారంలో ఉండగా బీఆర్ఎస్ పార్టీలో ఆ నలుగురే కనిపించారని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా ఆ నలుగురే కనిపిస్తున్నారని విమర్శించారు. దుష్ప్రచారాలతో ప్రభుత్వ ఉద్యోగులను తప్పుదోవ పట్టించవద్దని బీఆర్ఎస్ నేతలకు చెబుతున్నానన్నారు. శాసనసభ్యత్వం పోతుందేమనని అసెంబ్లీకి రావడం బయట అడపాదడపా మాట్లాడటం తప్ప కేసీఆర్ చేసే కార్యక్రమాలు ఏమీ లేవన్నారు. ప్రజలు ఇప్పటికే ఆ పార్టీని జీరోకు పరిమితం చేశారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉండబోతున్నదనేది అగమ్యగోచరంగా మారిందని ఆది శ్రీనివాస్ కామెంట్స్ చేశారు.



EDITORIAL సంపాదకీయం

# సెల్ఫ్ డిఫెన్స్‌లో మోదీ.. ట్రెండింగ్‌లో ఇందిర

భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పతాకస్థాయికి వెళ్ళిన వేళ కాల్పుల విరమణకు కేంద్రం అంగీకరించడంపై దేశవ్యాప్తంగా విస్మయం వ్యక్తమైంది. యుద్ధం ఎవరూ కోరుకోరు.. అందరూ శాంతినే కాంక్షిస్తారు. కానీ ఈ విరమణ ప్రకటించిన విధానం, అమెరికా జోక్యం ప్రజలను షాక్ కు గురిచేసింది. మోదీనే విశ్వగురుగా భారత్ భావిస్తున్నతరుణంలో మోదీ అశక్తుడిలా, ట్రంప్ శక్తివంతుడిలా.. ప్రపంచ నాయకుడిలా ప్రవర్తించడం సహజంగా భారతీయులు నొచ్చుకునేలా చేసింది. కాల్పుల విరమణ అనంతరం ఇందిరాగాంధీ పేరు దేశవ్యాప్తంగా ట్రెండింగ్ లోకి వెళ్ళింది.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రా రెడ్డి ఈ వారం 'వీకెండ్ అనాలసిస్'**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పతాకస్థాయికి వెళ్ళిన వేళ కాల్పుల విరమణకు కేంద్రం అంగీకరించడంపై దేశవ్యాప్తంగా విస్మయం వ్యక్తమైంది. యుద్ధం ఎవరూ కోరుకోరు.. అందరూ శాంతినే కాంక్షిస్తారు. కానీ ఈ విరమణ ప్రకటించిన విధానం, అమెరికా జోక్యం ప్రజలను షాక్ కు గురిచేసింది. మోదీనే విశ్వగురుగా భారత్ భావిస్తున్నతరుణంలో మోదీ అశక్తుడిలా, ట్రంప్ శక్తివంతుడిలా.. ప్రపంచ నాయకుడిలా ప్రవర్తించడం సహజంగా భారతీయులు నొచ్చుకునేలా చేసింది.

కాల్పుల విరమణ అనంతరం ఇందిరాగాంధీ పేరు దేశవ్యాప్తంగా ట్రెండింగ్ లోకి మారింది. కేసీఆర్ కుటుంబంలో రాజకీయ ప్రకంపనలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా కల్వకుంట్ల కవిత రాజకీయ ప్రాధాన్యాన్ని గట్టిగా కోరుకుంటుండగా, తండ్రికి వ్యతిరేకంగా రాజకీయపార్టీ పెట్టే సాహసం చేస్తుందా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై ఎటూ తేల్చుకోలేని బిజెపి తమ పార్టీ పంచాయతీలు వదిలిపెట్టి.. ప్రతిరోజూ పక్కింట్లో ఏం జరుగుతుందో తొంగిచూసి మరీ చెబుతోంది. గత కొద్దిరోజులుగా ఏలేటి మహేశ్వరరెడ్డి ప్రెస్ మీట్లన్నీ భవిష్యవాణి చుట్టే తిరుగుతున్నాయి.

పహల్గాం దాడి, ఆపరేషన్ సింధూర్ లతో భారత్ పాకిస్థాన్ ల మధ్య తలెత్తిన ఉద్రిక్తతలు పాకిస్థాన్ సమస్య ఈ దెబ్బతో తేలిపోతుందని భారతీయులు ఆశపడేవరకు వెళ్ళాయి. కానీ చరిత్రలో ఎన్నడూ లేనిది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వం వహించి కాల్పుల విరమణ ప్రకటించడం భారతీయులకు నచ్చలేదు. అమెరికా జోక్యాన్ని, గత కొద్దిరోజులుగా అమెరికా అధ్యక్షుడు భారతీయులపై చేస్తున్నవ్యాఖ్యలను ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. నరేందర్ మోదీ పాకిస్థాన్ ముందు ఎందుకు సరెండర్ మోదీ అయ్యారంటూ వస్తున్న ప్రశ్నలకు సరైన సమాధానం లేదు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైంది. భారత్ పాకిస్థాన్ ఎయిర్ బేస్ లపై, ఉగ్రశిబిరాలపై దాడులు చేసింది. మన శక్తిని చాటేందుకు ఈ యుద్ధం ఒక పెరేడ్ అయింది. కరెక్టే. కానీ పహల్గాం ఉగ్రదాడి చేసిన ఉగ్రవాదులు చిక్కలేదు.. అప్పగించలేదు. పీవోకే అప్పగించలేదు. కాశ్మీర్ సమస్య ఎప్పటిలాగే రగులుతోంది. మరి అమ్ములపొదిలో ఉన్న మహా అస్త్రాలు ఎందుకు ఆగిపోయాయి? భారతీయులంతా ఏకతాటిపైకి వచ్చి మోదీ వెనుక నిలుచున్న తరుణంలో రొమ్ము విరిచి పీవోకేను ఆక్రమించుకోవడానికి ఉన్న అవకాశాలను వదిలేసి ఆకస్మికంగా కాల్పుల విరమణ అమెరికా చెబితే ఎందుకు ప్రకటించాల్సివచ్చింది? కాల్పుల విరమణను పాకిస్థాన్ ఎందుకు సెలబ్రేట్ చేసుకుంటోంది. దాడి చేసింది.. పాకిస్థాన్ ఉగ్రవాదులు.. కానీ భారత్ ధీటుగా స్పందించడమేంటి? భారత్ పాకిస్థాన్ సమానమేనా? జరిగింది ప్రజలు క్రికెట్ మ్యాచ్ చూసినట్లు చూశారు? ఇపుడు పిఆర్ స్టంట్లతో.. కొత్త లేయర్లు పూసే ప్రయత్నాలు ప్రజలకు ఇట్టే అర్ధమవుతాయి. భారత సైన్యశక్తికి ప్రపంచం షాకయింది. కానీ కాల్పుల విరమణ ట్రంప్ ప్రకటించినపుడు కూడా అంతే షాకయింది.



**ఆపరేషన్ సింధూర్ విజయవంతమైంది. భారత్ పాకిస్థాన్ ఎయిర్ బేస్ లపై, ఉగ్రశిబిరాలపై దాడులు చేసింది. మన శక్తిని చాటేందుకు ఈ యుద్ధం ఒక పెరేడ్ అయింది. కరెక్టే. కానీ పహల్గాం ఉగ్రదాడి చేసిన ఉగ్రవాదులు చిక్కలేదు.. అప్పగించలేదు. పీవోకే అప్పగించలేదు. కాశ్మీర్ సమస్య ఎప్పటిలాగే రగులుతోంది. మరి అమ్ములపొదిలో ఉన్న మహా అస్త్రాలు ఎందుకు ఆగిపోయాయి? భారతీయులంతా ఏకతాటిపైకి వచ్చి మోదీ వెనుక నిలుచున్న తరుణంలో రొమ్ము విరిచి పీవోకేను ఆక్రమించుకోవడానికి ఉన్న అవకాశాలను వదిలేసి ఆకస్మికంగా కాల్పుల విరమణ అమెరికా చెబితే ఎందుకు ప్రకటించాల్సివచ్చింది?**

మోదీ చర్యలతో ఇందిరా గాంధీ ట్రెండింగ్ లో నిలిచారు. గూగుల్ లోనే కాదు.. అన్ని సోషల్ వేదికల్లోనూ ఇందిర గురించే చర్చ. పాక్ ను వెన్నువిరిచి చీల్చిన విధానమే రచ్చ. జబ్ తక్ తోడా నహీ...తబ్ తక్ ఛోడా నహీ '' (విడగొట్టే వరకు వదిలిపెట్ట లేదు) అని ఇందిరాగాంధీ 1971లో ప్రదర్శించిన ధైర్య సాహసాలపై ప్రజలు,చరిత్రకారులు విశ్లేషించుకున్నారు. కాల్పుల విరమణ తర్వాత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మరోసారి దేశవ్యాప్తంగా ట్రెండింగ్ లోకి వెళ్ళారు. అప్పుడు అమెరికా నుంచి బెదిరింపులున్నాయి. క్షేత్రస్థాయి పరిస్థితులు కష్టంగా ఉన్నాయి. కానీ ఇందిరా గాంధీ భయపడలేదు. 1971లో, ఆమె భారతదేశ గౌరవాన్ని కాపాడటమే కాకుండా, పాకిస్తాన్‌ను రెండు భాగాలుగా విభజించి కొత్త దేశాన్ని సృష్టించడం ద్వారా చరిత్ర సృష్టించారు. ఆమె ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదు, దృఢ సంకల్పం ఉన్న ఒక గొప్ప వ్యక్తి అని ఇందిర పోరాట స్ఫూర్తిని కొనియాడారు. నరేంద్రమోదీ కాల్పుల విరమణ తర్వాత ప్రజల నుండి నిరాశ వ్యక్తమవడంతో ప్రజలనుద్దేశించి మీడియా ముందుకువచ్చారు. కానీ ప్రజల్లో పెట్టుకున్న అంచనాలు విఫలమైనపుడు కనిపించే నిరాశ కనిపించింది. అమెరికా మధ్యవర్తిత్వం వహించిన సుదీర్ఘ చర్చల తర్వాత, భారత్, పాకిస్తాన్ పూర్తిస్థాయిలో తక్షణమే కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నాను" అని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ మే 10న సాయంత్రం 5 గంటల సమయంలో సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇది బారతదేశ ప్రజలను ఆశ్చర్యపరిచింది. తర్వాత మోదీ పీవోకే, ఉగ్రవాదుల అప్పగింతలు మినహా చర్చలు లేవంటూ ప్రకటించినా జరిగింది ప్రజలకు అర్ధమైంది. పీవోకే భారత్ స్వాధీనపరుచుకుంటేనే కాశ్మీర్ సమస్య పరిష్కారమవుతుందన్న అవగాహన తాజా ఉద్రిక్తతల ద్వారా ప్రజలందరికీ అర్ధమైంది. అందివచ్చిన అవకాశం జారవిడిచారని, ఇలాంటి అవకాశం మళ్ళీమళ్ళీ చిక్కదని కూడా మారుమూల గ్రామాల్లో చర్చ జరుగుతోంది. సోషల్ మీడియా విస్తృతి పెరిగి, పల్లెల్లోనూ ఇంటర్నెట్ వినియోగం పెరిగాక ప్రపంచ విషయాలపై కూడా రచ్చబండల్లో, ఆరుబయట గద్దెల మీద చర్చ జరుగుతోంది. రాజకీయ నాయకులకు, ప్రభుత్వాలకు ప్రయోజనాలుంటాయి.. కానీ సామాన్యులు స్థిరంగా నిజాయితీగా ఉంటారు. అందుకే ఇందిరా గాంధీ చర్చను ప్రజలే ప్రచారంలో పెట్టారు.

రాజకీయాల్లో కవిత స్పష్టత కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీలో.. అనేకమందిపై ఆరోపణలు ఉన్నా ఆరుమాసాల పాటు జైల్లో ఉండొచ్చిన ఒకే ఒక్క ప్రజాప్రతినిధి కవిత. ముందునుండీ కవితకు దూకుడెక్కువ. స్పేస్ లేని చోట క్రియేట్ చేసుకోవడం ఆమె నైజం. ఒకేసారి పోటీకి సిద్ధమైన తరుణంలో కేటీఆర్ కు మాత్రమే సీటు సర్దుబాటు చేసే పరిస్థితుల్లో కవిత తెలంగాణ జాగ్రుతిని ఏర్పాటుచేసి తానేంటో ప్రూవ్ చేసుకున్నారు. కళలు, సాహిత్యంపై మక్కువతో బతుకమ్మను, సాహిత్య, సినిమారంగాలపై కవిత తన ముద్ర వేశారు. కవితకు అవకాశాలు కష్టపడితేనే వచ్చాయి. తాను జైలుకు వెళ్ళొచ్చాక పార్టీలో తనకు అవమానాలు పెరిగాయని, రాజకీయ జీవితంపై స్పష్టతలేదన్న ఆవేదనలో కవిత ఉన్నారు. కవితకు ప్రత్యేకంగా పెద్దపీట వేసే పరిస్థితిలో బిఆర్ఎస్ లేదు. ఇప్పటికే కుటుంబంలో సమర్ధులైన నేతలున్నారు. ఈ పరిస్థితుల్లో సొంతదారి చూసుకుని నిరూపించుకోవడం మినహా ప్రత్యామ్నాయం లేదని కవిత శిబిరం భావిస్తోంది. తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై కొత్తపార్టీ ఖాయమన్న చర్చలు ఎంతవరకు నిజమవుతాయో కవిత అమెరికా పర్యటన తర్వాత స్పష్టత వస్తుంది. అయితే వైఎస్ షర్మిలతో కొందరు పోల్చినా దీనికీ సమాధానం స్పష్టంగా చూపుతున్నారు. షర్మిల క్షేత్రాన్ని వదిలి పక్క రాష్ట్రంలో పార్టీ పెట్టారని, కవిత సొంత ప్రాంతంలో పెడితే విజయవంతమవుతారన్న విశ్లేషణలు చూపిస్తున్నారు. కుటుంబంలో స్పర్ధల తీవ్రత రాజకీయంపై ఏమేరకు ప్రభావం చూపుతుందన్నది చూడాలి. కవిత ఇటీవల జోస్యం చెప్పించుకున్న సందర్భంగా రాబోయే కాలంలో ముఖ్యమంత్రి యోగం ఉందంటూ చెప్పిన భవిష్యవాణి బిఆర్ఎస్ లో చర్చకు తెరలేపింది. కవిత రాజకీయ వ్యవహారశైలిపై మాజీ సీఎం కేసీఆర్ కోపంగా ఉన్నట్లు చెబుతున్నారు.

రాష్ట్రంలో అన్ని పార్టీలలో పదవుల పంచాయతీ ఉంది. బిజెపిలో అధ్యక్షుడు ఎవరో తేల్చుకోలేకపోతున్నారు. ఏడాదికాలంగా అదిగో అధ్యక్షుడు.. ఇదిగో ఆర్డర్ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా అంతకంతకూ వాయిదా పడుతోంది. ఇక కాంగ్రెస్ పార్టీలోనూ మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం నియామకానికి ఇదే తరహా ముహూర్తాలు, లెక్కలు కుదరడం లేదు. వ్యూహాత్మకంగా రెండుపార్టీలు పదవులపై తేల్చకుండా దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నాయి. దీంతో ఇవి కిందిస్థాయిలో రాజకీయ కార్యకలాపాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నెలాఖరుకల్లా కాంగ్రెస్ కార్యవర్గం వచ్చే అవకాశాలున్నాయని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెబుతున్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిపైనే నిర్ణయానికి రాలేకపోతుంది.. ఇక రాష్ట్ర అధ్యక్షుడిపై ఎప్పటికివస్తుందో చూడాలి.

> మోదీ చర్యలతో ఇందిరా గాంధీ ట్రెండింగ్ లో నిలిచారు. గూగుల్ లోనే కాదు.. అన్ని సోషల్ వేదికల్లోనూ ఇందిర గురించే చర్చ. పాక్ ను వెన్నువిరిచి చీల్చిన విధానమే రచ్చ. జబ్ తక్ తోడా నహీ...తబ్ తక్ ఛోడా నహీ '' (విడగొట్టే వరకు వదిలిపెట్టిలేదు) అని ఇందిరాగాంధీ 1971లో ప్రదర్శించిన ధైర్య సాహసాలపై ప్రజలు,చరిత్రకారులు విశ్లేషించుకున్నారు.

> 1971లో అమెరికా నుంచి బెదిరింపులున్నాయి. క్షేత్రస్థాయి పరిస్థితులు కష్టంగా ఉన్నాయి. కానీ ఇందిరా గాంధీ భయపడలేదు. , ఆమె భారతదేశ గౌరవాన్ని కాపాడటమే కాకుండా, పాకిస్తాన్‌ను రెండు భాగాలుగా విభజించి కొత్త దేశాన్ని సృష్టించడం ద్వారా చరిత్ర సృష్టించారు. ఆమె ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదు, దృఢ సంకల్పం ఉన్న ఒక గొప్ప వ్యక్తి అని ఇందిర పోరాట స్ఫూర్తిని నెటిజన్లు కొనియాడారు.

> రాజకీయాల్లో కవిత స్పష్టత కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీలో.. అనేకమందిపై ఆరోపణలు ఉన్నా ఆరుమాసాల పాటు జైల్లో ఉండొచ్చిన ఒకే ఒక్క ప్రజాప్రతినిధి కవిత. ముందునుండీ కవితకు దూకుడెక్కువ. స్పేస్ లేని చోట క్రియేట్ చేసుకోవడం ఆమె నైజం. ఒకేసారి పోటీకి సిద్ధమైన తరుణంలో కేటీఆర్ కు మాత్రమే సీటు సర్దుబాటు చేసే పరిస్థితుల్లో కవిత తెలంగాణ జాగృతి ఏర్పాటుచేసి తానేంటో ప్రూవ్ చేసుకున్నారు.

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# భారత్ దోస్తీ వ్యూహం

భారత్ సరికొత్త వ్యూహంతో దౌత్యసంబంధాలకు సిద్ధమైంది. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల వేళ అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్లతో భారత్ దౌత్యపరమైన చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. దాదాపు 25 ఏళ్ల తర్వాత భారత విదేశాంగ మంత్రి తాలిబన్ విదేశాంగ మంత్రితో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంతో పాటు ఉగ్రవాదానికి తాము వ్యతిరేకమనే సందేశాన్ని అఫ్గాన్ ఇచ్చింది. ఒకవైపు పాకిస్థాన్‌తో ఉగ్ర ముప్పు నెలకొన్న వేళ అఫ్గానిస్థాన్‌తో భారత్ దోస్తీ మేలు చేకూరుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. పాకిస్థాన్ నుంచి ఉగ్రముప్పును కట్టడి చేసేందుకు అన్ని విధాలా యత్నిస్తోంది. ఈ క్రమంలోనే అఫ్గానిస్థాన్‌తో భారత్ దౌత్యపరమైన చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతపరమైన ముప్పు, ప్రాంతీయ ప్రభావం, ఉగ్రవాద సమస్యను పరిష్కరించడానికి అఫ్గాన్‌తో భారత్ చర్చలు జరిపింది. పాకిస్థాన్‌కు అఫ్గానిస్థాన్‌తో ఇంతకు ముందు మంచి సంబంధాలు ఉన్నప్పటికీ ఇటీవల క్షీణించాయి. ఈ క్రమంలోనే అఫ్గాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను భారత్ బలోపేతం చేసుకోవాలని యత్నిస్తున్నట్టు తెలుస్తోంది. తాలిబన్లు భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు ఆతిథ్యం ఇవ్వడం లేదని, శిక్షణ కూడా ఇవ్వడం లేదని పలువురు నిపుణులు పేర్కొన్నారు. భారత్‌కు మధ్య ఆసియాకు మధ్య అఫ్గానిస్థాన్ ఓ వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మరోవైపు అఫ్గానిస్తాన్‌లో చైనా తన ఉనికిని పెంచుకుందని, మైనింగ్ హక్కులను పొందిందని చెప్పారు. పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉండే చైనాకు ఎక్కువ ప్రాముఖ్యత దక్కకుండా భారత్ జాగ్రత్త వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చైనా, తుర్కియే, అజర్‌బైజన్ వంటి దేశాలతో పాటు కొన్ని పశ్చి దేశాలు పాకిస్థాన్‌కు మద్దతిస్తున్నాయని నిపుణులు పేర్కొన్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ సమయంలో అందరికీ ఇది స్పష్టంగా కనిపించిందని చెప్పారు. ఈ క్రమంలో అఫ్గానిస్థాన్‌తో పాటు బలూచిస్థాన్, ఇతర సంస్థలను భారత్ బలోపేతం చేస్తే పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే సమస్యల్ని ఎదుర్కొనేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

## దోస్తీ కుదురుతుందా?

అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో, భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈ విషయాన్ని జైశంకర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశంపై చర్చలు జరిపినట్టు ఎక్స్‌లో రాసుకొచ్చారు. మరోవైపు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడం, వాణిజ్యాన్ని ప్రోత్సహించడంపై చర్చలో దృష్టిసారించినట్టు అఫ్గాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పేర్కొంది. తమ దేశ వ్యాపారవేత్తలు, రోగులకు వీసాల జారీని క్రమబద్ధీకరించాలని భారత్‌ను కోరినట్టు తెలిపింది. భారత్‌లోని అఫ్గాన్ ఖైదీలను విడుదల చేసి స్వదేశానికి తిరిగి పంపించాలని ముత్తాఖీ జైశంకర్‌ను కోరారని వెల్లడించింది. 1999లో కాందహార్ హైజాక్ సమయంలో అఫ్గాన్ విదేశాంగ మంత్రితో భారత విదేశాంగ మంత్రి చివరగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ పాలన ఏర్పడింది. తాలిబన్ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించనప్పటికీ దౌత్య సంబంధాలు మాత్రం కొనసాగిస్తోంది. ఈ ఏడాది జనవరిలో దుబాయ్ వేదికగా ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. మరోవైపు, అఫ్గాన్‌లో అల్‌ఖైదా, ఐసిస్, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్రమూకల ఉనికిపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు జరపడం తాజా పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండించింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. అటు భారత్ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది.

# దళిత హక్కుల కోసం రాహుల్ గాంధీ పోరాటం

## బీహార్ లో అడ్డుకున్న బిజెపి, జెడీయులు.. కడ్తాల్ లో మోడీ, నితీష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

## రంగారెడ్డిజిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** దళిత హక్కుల కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని అడ్డుకోవడం, ప్రజాస్వామ్యంపై దాడి అని, దీనిని ఖండిస్తూ రాహుల్ గాంధీకి మద్దతుగా యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ ఆధ్వర్యంలో కడ్తాల్‌లో నరేంద్ర మోడీ, నితీష్ కుమార్ దిష్టి బొమ్మ దహనం చేశారు. బీహార్ రాష్ట్రంలోని దర్భాంగలో అంబేద్కర్ హాస్టల్ లో దళిత విద్యార్థులను కలవడానికి వెళ్లిన ఏఐసీసీ లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని బిజెపి, జేడీయు ప్రభుత్వం అడ్డుకోవడానికి నిరసిస్తూ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేసి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నాయకులు మాట్లాడుతూ... బీహార్ రాష్ట్రం దర్భంగాలో అంబేద్కర్ హాస్టల్ సందర్శనకు వెళ్లిన ఏఐసీసీ ప్రముఖ నాయకులు రాహుల్ గాంధీని బీజేపీ జేడీయూ ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతమని అన్నారు. రాహుల్ గాంధీ దేశం నలుమూలలా న్యాయం కోసం పోరాటం చేస్తున్నారని, బీజేపీ జేడీయూ ప్రభుత్వం ఆయనను అడ్డుకోవడం అంటే రాజ్యాంగం పట్ల అగౌరవం చూపడమేనని అన్నారు. ఇవి భారతదేశ ప్రజాస్వామ్యానికి నింద కలిగించే చర్యలని అభిప్రాయపడ్డారు. బిజెపి జెడియు ప్రభుత్వం దళితుల హక్కులను, భావ ప్రకటన స్వేచ్ఛను అణిచివేయాలని ప్రయత్నిస్తోందని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికలు జరుగుతుండడంతో ఎక్కడ ఓడిపోతామనే భయంతో, అదేవిధంగా రాహుల్ గాంధీకి దేశంలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి పిరికిపంద చర్యలు చేపడుతుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఇలాంటి నియంతృత్వ పోకడలను అవలంబిస్తే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజలకు మద్దతుగా భారీ ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోసు రవి, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఆకాష్ గౌడ్, కర్రోల రమేష్, దర్శన్, విజ్జు, మహేందర్, యశ్వంత్, శివ, శ్రీకాంత్, ప్రవీణ్ గౌడ్, మహేష్, కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేయర్



**వరంగల్ మహా;** బల్దియా పరిధి 62 వ డివిజన్ లోని సోమిడి ప్రాంతంలో కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయం తో హనుమాన్ గుడి వద్ద నిర్మించ తలపెట్టిన సి సి రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులకు శనివారం స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే కొబ్బరికాయలు కొట్టి శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ విజయ శ్రీ, రజాలే, ఈ ఈ రవి కుమార్, డి ఈ సారంగం, ఏ ఈ మేనక, స్థానిక నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ ను సందర్శించిన రైల్వే జీఎం

**వరంగల్ మహా;** వరంగల్ రైల్వే స్టేషన్ ను దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ శనివారం సందర్శించారు. ఈనెల 22వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నంలో అక్రమ భవన నిర్మాణాలు

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు

## జి ప్లస్ టు అనుమతులు జి ప్లస్ ఫోర్ నిర్మాణాలు.. అడ్డుకున్న మున్సిపాలిటీ అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** శేరిగూడ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న, భవన నిర్మాణ పనులను నిలిపివేసిన మున్సిపల్ అధికారులు. మంగళపల్లి సమీపంలో, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడలో జి ప్లస్ టు అనుమతులు తీసుకొని జి ప్లస్ త్రీ, ఫోర్ భవన నిర్మాణాలు చేపడుతున్నారు.పి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకునే క్రమంలో శనివారం మంగళపల్లి ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాన్ని నిర్మాణాన్ని మున్సిపాలిటీ అధికారులు అడ్డుకున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే, అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకొనబడతాయని మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ హెచ్చరించారు.



# వరంగల్ క్రైమ్ నూతన ఏసీపిగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్

**వరంగల్ మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ క్రైమ్ నూతన ఏసీపీగా వి కిరణ్ కుమార్ ని యమించబడ్డారు.ఈ సందర్భంగా వి కిరణ్ కుమార్ శనివారం క్రైమ్స్ ఏసిపి గా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతపురం ఏసీపి కిరణ్ కుమార్ ను అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు.



# ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం ధైర్య సాహసాలకు నిదర్శనం

## సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ తిరంగా యాత్ర పై సమావేశం

## వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ మహా;** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను భారత సైన్యం ధైర్య సాహసాలతో విజయవంతం చేసిన భారత సైన్యానికి ధన్యవాదాలు తెలిపే సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ తిరంగా యాత్ర పై కార్యక్రమ కన్వీనర్ రత్నం సతీష్ షా అధ్యక్షతన సన్నాహక సమావేశం సత్యం కన్వెన్షన్ హాల్ హంటర్ రోడ్ లో నిర్వహించడం జరిగింది. అలాగే ఈ సమావేశంలో ఈ నెల 22న భారత ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ రైల్వే స్టేషన్ ని వర్చువల్ గా ప్రారంభించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, అరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ, గోగికర్ అనిల్ కుమార్, జిల్లా వివిధ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, కాసు శిల్పా, బైరీ నాగరాజు, కందిమల్ల మహేష్ మరియు జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పాండురంగారెడ్డిని సన్మానించిన రాష్ట్ర ఐటి మంత్రి


**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** పరమశివుని ప్రతిరూపం కాళేశ్వరంలో కొలువుదీరిన శివయ్య. కాళేశ్వరంలో జరుగుతున్న పుష్కరాల సందర్భంగా వెళ్లిన రంగారెడ్డి జిల్లా ఉప్పరిగూడ పిఎసిఎస్ చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డిని, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సన్మానించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ గురునాథరెడ్డి, భూపతిగల్ల మహిపాల్, ప్రశాంత్ కుమార్ తదితరులు హాజరయ్యారు.



# అరంఘర్ రైల్వే బ్రిడ్జి కింద సిసి రోడ్ పనులు ప్రారంభం

## దుర్గా నగర్ నుంచి అరంగర్ వచ్చే వాహనదారుల దారి మళ్లింపు

**రాజేంద్రనగర్, మహా:** రాజేంద్రనగర్ డివిజన్ మైలార్దేవ్ పల్లి పరిధిలోని ఆరంగర్ వద్ద ఉన్న రైల్వే వంతెన కింద సిసి రోడ్డు నిర్మాణ పనులు మే 19 నుండి ప్రారంభమవుతున్నాయి. రోడ్డు పనుల కారణంగా దుర్గా నగర్ నుండి ఆరాంఘర్ వైపు వచ్చే ట్రాఫిక్ ను మే 19 న ఉదయం 8 గంటలనుండి 15 రోజులపాటు కాటేదాన్ ఓల్డ్ కర్నూల్ రోడ్డు ద్వారా దారి మళ్ళించబడుతుంది. అరంఘర్ నుంచి దుర్గా నగర్ వెళ్లే వాహనాలు యధావిధిగా కొనసాగుతాయి. సాధారణ ప్రజలు వాహనాదారులు ఈ విషయాన్ని గమనించి ట్రాఫిక్ సజావుగా సాగేలా ట్రాఫిక్ పోలీసులకు వాహనదారులు సహకరించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ తెలిపారు.




# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ట్రాఫిక్ ఏసిపి టి. సత్యనారాయణ

**వరంగల్ మహా;** వరంగల్ ట్రాఫిక్ పోలీసు వారి ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి సత్యనారాయణ, డాక్టర్ ప్రధాన్ ఎంఎస్ (orthomalagist) వచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంతేకాకుండా కంటికి ఏదైనా సమస్యలు గాని, లేక ట్రాఫిక్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న సమయంలో పొల్యూషన్ తో కండ్ల కు సమస్యలు రావడం జరుగుతుందని, ఈ సమస్యలకు మా హాస్పిటల్ లో ఆరోగ్య భద్రత పథకం వర్తిస్తుందని తద్వారా చికిత్సలు పొంద వచ్చునని తెలుపుతూ, మా హాస్పిటల్ ద్వారా మీకు మీ కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షల నిమిత్తం ఒక కార్డు కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ కార్డు ద్వారా మీ కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవచ్చని అన్నారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ట్రాఫిక్ సిబ్బంది అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ, డాక్టర్ హరికృష్ణ , డాక్టర్ యోగిని, పిల్లి రవి కుమార్, కార్పొరేట్ మేనేజర్ , లక్ష్మీ నారాయణ , ఎస్సైలు విజయ్ కుమార్, యాదగిరి తో పాటు ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

## ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లాబోర్డ్ వరంగల్ జిల్లా కన్వీనర్ మౌలానా ఫసియుద్దీన్ ఖాస్మి

## నేడు ఇస్లామియ మైదానంలో బహిరంగ సభ




**వరంగల్ మహా;** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లాబోర్డ్ వరంగల్ జిల్లా కన్వీనర్ మౌలానా ఫసియుద్దీన్ ఖాస్మి, బహిరంగ సభ అడహక్ కమిటీ కన్వీనర్ మొహమ్మద్ అబ్దుల్ సుభాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇస్లామియా మైదానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ చట్టానికి వ్యతిరేకంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు వరంగల్ నగరంలోని ఇస్లామియా కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం గల దేశం అని అన్ని మతాల ప్రజలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను సమానంగా అందజేసిన దేశమని గుర్తు చేశారు. ప్రపంచ దేశాలతో కొనియాడబడుతున్న ఈ తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలను కులాలవారీగా, మతాలవారీగా విభజిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వాములైన ముస్లిం ప్రజల పట్ల వ్యతిరేక భావం కలిగి ఉండటం సరైంది కాదన్నారు. బహిరంగ సభకు ప్రధాన వక్తగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లాబోర్డ్ జాతీయ అధ్యక్షుడు మౌలానా ఖాలీద్ సైఫుల్ల రెహమాని, ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, హజరత్ సయ్యద్ షా గులాం అఫ్జల్ బియబాని, సయ్యద్ షా హైదర్ హిళాల్ ఉద్దీన్ ఖ్వాద్రి నవిద్ బాబా, ఉబేద్ బాబా ప్రొఫెసర్ మనోజ్ కుమార్ జా, చంద్రశేఖర్ ఆజాద్ మరియు ముస్లిం మత పెద్దలు డాక్టర్ మహమ్మద్ అహసానల్ హుమూమి, డాక్టర్ ఖాలిద్ ముబ్బషీర్ జాఫర్, మౌలానా మహమ్మద్ షఫీఖ్ ఆలం తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో కొత్తగా తీసుకొచ్చిన మార్పులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం జరిగే భారీ బహిరంగ సభలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ షా అలీ ఖాద్రి ఉబేథ్ బాబా, మౌలానా మీర్ ఇద్రిస్ అలీ ఎజాజ్ బియాబాని, మౌలానా అబ్దుల్ రెహమాన్ మదని, మౌలానా అతీఖుర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించిన మేయర్

**వరంగల్ మహా;** బల్దియా ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులతో పాటు స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను శనివారం క్షేత్రస్థాయి లో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి తనిఖీ చేసి పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయుటకు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, ఈ ఈ లు రవికుమార్, మాధవి లత, డి ఈ కార్తీక్ రెడ్డి, ఏ ఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

**హన్మకొండ మహా;**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలంతో కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్ లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివకేశవులు, పూర్ణచందర్, ఇతర సిబ్బంది, పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ వరంగల్ రూరల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం


## ప్రధాని మోడీ, నితీష్ కుమార్ చిత్రపటాలు దగ్ధం

**వరంగల్ మహా;** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ధర్భంగాలో బీహార్ పోలీసులు అంబేద్కర్ హాస్టల్‌లో దళిత విద్యార్థులను కలవకుండా అడ్డుకోవడంతో పాటు నిర్బంధల మధ్య తన కార్యక్రమాలు చేసుకోవాలని, ఒక నియంతృత్వ పాలన సాగిస్తున్నారని, అక్రమ కేసులు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ప్రధాని మోడీ, నితీష్ కుమార్ లకు వ్యతిరేకంగా జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు కొరివి పరమేశ్వర్ అధ్యక్షతన శనివారం వరంగల్ కేంద్రంలోని వెంకట్రామా చౌరస్తా లో నిరసన తెలుపుతూ మోడీ నితీష్ కుమార్ ల చిత్రపటానికి నిప్పు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా కొరివి పరమేశ్వర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పైన ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి, ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దేశంలో లేకుండా చేయాలనే ఆలోచన చేస్తున్నారని, ఇందుకు బీజేపీ పార్టీ ఈ కేసులు, ఎఫ్ఐఆర్ లు పెట్టించడం స్పష్టమైన సంకేతం అని యూత్ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో కమల్ చక్రి సంపత్, అభినవ్, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే హమాలీల సమస్యలు పరిష్కరించాలని దక్షిణమధ్య రైల్వే జిఎంకు కొలగని శ్రీనివాస్ వినతి

**కరీంనగర్, మహా:** కేంద్ర ప్రభుత్వం అమృత భారత స్టేషన్లో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ లో 26 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి , రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయిన సందర్భంగా, ఈనెల 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా న్యూఢిల్లీ నుండి రైల్వే స్టేషన్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం రోజున కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపిమాజీ కార్పొరేటర్ కో లగని శ్రీనివాస్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా రైల్వే హమాలి కార్మిక సంఘం సభ్యుల సమస్యలను జిఎం దృష్టికి కోలగని శ్రీనివాస్ తీసుకువెళ్లారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని , ఈనెల 22న ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించే అమృత్ భారత రైల్వే స్టేషన్ లలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. రైల్వే జీఎం దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, పరిష్కరించడానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కోలగని శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కోసం చొరవ తీసుకొని , రెండు కోట్ల నిధులు మంజూరు చేయించి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినందుకు, 35 ఏళ్లుగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి తీగలగుట్టపల్లి డివిజన్ పక్షాన, చంద్రపూర్ కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కడియం

## 87 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

## సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి


**జనగామ మహా;** నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై సీఎంతో చర్చించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన, కార్యాలయాల నిర్మాణం, అభివృద్ధి పనులకు సంబంధించి 87 కోట్ల ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి అందజేశారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఇందుకుగాను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ను కలిసిన ఎమ్మెల్యే వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఉన్నారు.



# హస్తినాపురం డివిజన్ లో పర్యటించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్

## కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న జోనల్ కమిషనర్

అగ్రికల్చర్ కాలనీ లో పలు సమస్య లను జోనల్ కమిషనర్ దృష్టి కి తీసుకువెళ్లిన కాలనీ అధ్యక్షుడు చంద్ర మోహన్ రెడ్డి



**బాలాపూర్ మహా:** కాలనీ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్. హస్తినాపురం డివిజన్,అగ్రికల్చర్ కాలనీ,నందనవనం,భూపేష్ గుప్తా నగర్ లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్,కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్,డివిజన్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి కాలనీల లో పర్యటించారు. అగ్రికల్చర్ కాలనీ లో ఇండోర్ బ్యాడ్మింటన్ షెడ్ నిర్మాణం చేపట్టాలని,పార్కును అభివృద్ధి చేయాలని,రోడ్ల సమస్య పరిష్కరించాలని,ఓపెన్ జిమ్ కు అడిషనల్ పరికరాలు ఇవ్వాలని అగ్రికల్చర్ కాలనీ అధ్యక్షుడు చంద్రమోహన్,జోనల్ కమిషనర్ దృష్టి కి తీసుకువెళ్లారు. కాలనీ లో ప్రజల ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ దృష్టి కి కాలనీ వాసులు పలు సమస్యలను తీసుకొచ్చారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు తెలిపారు. రానున్న వర్షాకాలం లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కార్పొరేటర్,జోనల్ కమిషనర్ ని కోరారు. కాలనీ సమస్య ను త్వరగాగతిన పూర్తి చేసి కాలనీలను అభివృద్ధి చేస్తామని మధుయాష్కీ గౌడ్ తెలిపారు. నందనవనం కాలనీ లో స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని జోనల్ కమిషనర్ దృష్టికి కార్పొరేటర్ తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమం లో జిహెచ్ఎంసి డిప్యూటీ లో ఫ్లోర్,లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,నాయకులు గోపిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, అగ్రికల్చర్ కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు,ట్రెజరర్ జితేందర్ రెడ్డి,ఇతర కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తెచ్చింది లేదు.. ఇచ్చింది లేదు

## ప్రజల సొమ్ము దుబారా చేసి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారు

ఇప్పుడు రాష్ట్ర ఎదుగుదల చూసి ఓర్వలేక పోతున్నారు

అలాంటి వారికి అభివృద్ధితోనే సమాధానం చెబుతాం

రేవంత్ నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి

రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం: మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** రాష్ట్రంలో కరెంట్ తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని, మాజీ సీఎం కేసీఆర్ తెచ్చింది లేదు.. ఇచ్చింది లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో సాగుతున్న అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో దాదాపు ఏ రాష్ట్రానికి లేదని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు రూ.18.17 కోట్ల అంచనా వ్యయంతో పాల్వంచ మండలంలో ఐడీఓసీ కార్యాలయం, పాండురంగాపురం, శ్రీనివాస్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీల మూడు విద్యుత్ ఉప కేంద్రాలు, కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సూపరిటెంటింగ్, డివిజన్ ఇంజనీరింగ్ కార్యాలయం, జిల్లా స్టోర్ కార్యాలయాల అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. పదేళ్ల ప్రభుత్వంలో ఫామ్ హౌస్‌లో పడుకుని ప్రజల సొమ్ము దుబారా చేసి ఇప్పుడు రాష్ట్ర ఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడేవారికి అభివృద్ధితోనే సమాధానం చెబుతామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ తెలంగాణలో వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతుందన్నారు. రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్, ఫార్, విద్యుత్తు, హెల్త్, హౌసింగ్ పరిశ్రమలతో పాటు సంక్షేమ పథకాలతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. 202324లో రాష్ట్రంలో 15 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంటే గత పాలకులు అది కూడా సక్రమంగా నిర్వహించలేకపోయారని ఎద్దేవా చేశారు.

**రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా..**

ప్రజల జీవన ప్రమాణాలు పెరగడంతో ఈ మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వంలో రూ. లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం నుంచి కూడా ఒక ఎకరానికి సాగునీరు అందలేదని ఆరోపించారు. అన్ని వర్గాల పిల్లలకు ఉచితంగా ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌స్‌ను తమ ప్రభుత్వం నిర్మిస్తున్నామని తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ. 200 కోట్లు ఖర్చు చేసి నిర్మాణం చేపడుతున్నామని, సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పద్ధతుల్లో ఈ పాఠశాల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరమని తెలిపారు. నల్ల బంగారంతో రాష్ట్రానికి వెలుగులు జిమ్మిన జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరుగాంచుతుందన్నారు. గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు, ఉద్యోగులు వారి అభివృద్ధికి మన ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్‌కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తామని తెలిపారు.

### నాణ్యమైన విత్తనాలు అందించడంలో

# డీలర్ల పాత్ర ముఖ్యమైంది..!

## నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,మే 17 మహా:** రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడం లో డీలర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రం సమీపం లోని పానగల్లు రైతు వేదికలో వ్య వసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు... విత్తనం విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవ ద్దని పారదర్శకత పాటించాలని, ఒకవేళ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు... విత్తనాల విషయంలో డీలర్ల పై ఎలాంటి ఫిర్యాదులు రా కుండా చూసుకోవాలన్నారు. డీల ర్లు రైతులకు ఇచ్చే విత్తనాలను అ వసరమైతే కంప సాగర్ లాంటి వ్య వసాయ పరిశోధన కేంద్రాలలో త నిఖీ చేయించుకోవాలని, వాటి నా ణ్యతను పరీక్షలు చేయించుకోవా లన్నారు రైతులు కూడా వారు పొం దిన విత్తనాలను పరీక్షించుకోవాల న్నారు. విత్తన డీలర్లు తప్పనిసరిగా షాపు ముందు ప్రభుత్వం నిర్దేశించిన ఎ మ్మార్పీ ధరలకు వి త్తనాలను అ మ్మే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ఖచ్చితంగా ఎంఆర్పి ధరకే విత్తనాలను ఆమ్మాలని చెప్పా రు. అలాగే నకిలీ విత్తనాలను, ఇ తర ప్రాంతాల నుండి వచ్చి విత్తనా లను అమ్మేవారిని ప్రోత్సహించవద్దని, రైతులకు విత్తనాలను అందిం చడంలో ఒక డీలర్ గా కాకుండా, సాటి మనిషిగా ప్రవర్తించాలని విజ్ఞ ప్తి చేశారు. కోరమండల్ ఎరువుల కం పెనీ సహకారంతో ఈ పాస్ యంత్రాలు అందజేస్తున్నందున కోర మండల్ కంపెనీ టెక్నికల్ స్టాఫ్ ను పెంచాలని, ఎక్కడైనా సమ స్య లు వస్తే వెంటనే సమస్యను అధిగమించే విధంగా కృషి చేయాలని తెలిపారు. విత్తన డీలర్లతో సమావే శం నిర్వహించడం వల్ల శాస్త్రీయ పద్ధతిలో, పారదర్శకంగా రైతులు విత్తనాలు పొందేందుకు అవకాశా లు ఏర్పడతాయని చెప్పారు. విత్త నాలకు సంబంధించిన నివేదికల ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయా లని ఆమె వ్యవసాయ అధికారు లను ఆదేశించారు. ఈ రబీ సీజన్లో రాష్ట్రంలోనే అత్య ధికంగా ధాన్యాన్ని పండించిన రెం డవ జిల్లాగా నల్గొండ నిలిచిందని , వ్యవసాయ, ఇరిగేషన్, అనుబంధ శాఖలు, డీలర్ల సహకారంతోనే ఇది సాధ్యమైందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఈ రబి సీజన్లో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వ స్తుందని అంచనా వేయగా, ఇప్ప టివరకు 5 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.




# ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దు

## చట్టాలకు లోబడి పనులు పూర్తి చేయాలి

- అన్నింటికి ఆర్వోఎఫ్ఆర్ చట్టం అడ్డుకాదు
- ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు
- సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి
- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు
- ఏజెన్సీ ప్రాంతాల్లో పెండింగ్ పనులు, పురోగతిపై సమీక్ష



**హైదరాబాద్, మహా:** ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం అడ్డుకాదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందుకే అటవీ అభయారణ్య చట్టాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం సచివాలయంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులు, పనుల పురోగతిపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ డాక్టర్ జి.అపర్ణ, ములుగు, మహబూబాబాద్ డీఎఫ్ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అటవీ చట్టాలు, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏజెన్సీ ఏరియాల్లో దేవాదుల వంటి ప్రాజెక్టులు నిర్మించినప్పుడు, తరతరాలుగా అడవుల్లో నివసిస్తున్న ప్రజల అవసరం మేరకు రోడ్లు నిర్మించడంలో అభ్యంతరాలు ఎందుకని అటవీ శాఖ అధికారులను ప్రశ్నించారు.

**ప్రత్యామ్నాయ మార్గం చూస్తాం..**

అలాగే దుబ్బగూడం, కొండపర్తి వంటి గ్రామాలకు రహదారులు లేకపోవడం వల్ల కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని నొక్కి చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని గుర్తు చేశారు. అటవీశాఖ అధికారులు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఐటీడీఏ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కనీస రహదారి సదుపాయాలు కల్పించాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో కనీస రహదారుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కల్పించబోమని అటవీ అధికారులు చెప్పారు. అటవీ, అభయారణ్య చట్టాలు నిబంధనలకు అనుగుణంగా రోడ్లు, కల్వర్టులు, లోకాజ్ వేల నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గం చూస్తామని పీసీసీఎఫ్, అటవీ శాఖ అధికారులు, డీఎఫ్ఓలు హామీ ఇచ్చారు. తారు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అటవీ అభయారణ్య చట్టాలు అంగీకరించని పక్షంలో పటిష్టంగా ఉండేలా గ్రావెల్, మట్టి రోడ్ల నిర్మాణాలను చేపడతామని అటవీశాఖ అధికారులు చెప్పారు.



# రైతుల ప్రశ్నలకు సూర్యాపేట అదనపు కలెక్టర్ పీచేముడ్..!!

**పెన్‌పహాడ్, మే 17 మహా :** సూర్యాపేట అదనపు కలెక్టర్ రాంబాబుకు చుక్కెదురైంది. శనివారం పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఆయనకు రైతులు ప్రశ్నల వర్షాన్ని సంధించారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోలేక నానా యాతలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అదనపు కలెక్టర్‌తో పాటు వచ్చిన తాసీల్దార్ లాలునాయక్, ఏపీఎం అజయ్ నాయక్, ఇతర అధికారులు మమ అనిపించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు...ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పేరుకే ఏర్పాటు చేసినట్లు ఉందని రైతులు అన్నారు. కేంద్రం నిర్వాహకులు నుంచి మొదలు పెడితే.. కాంటాలు కాక ఒకపక్క, పాత, కొత్త గన్నీ బస్తాల పేరుతో మిల్లర్లు మెళికలు పెట్టడం. మరో పక్క ధాన్యం మాయిశ్చర్ వచ్చి కాంటాలు అయితే లారీలు రాక, మిల్లుల వద్ద దిగుమతి కాకపోవడం, ధాన్యం బాగాలేదని క్వింటాకు ఇంతని కటింగ్ ఒప్పుకుంటేనే దిగుమతి చేసుకుంటామని మిల్లర్లు చెప్పడం, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నట్లు తెలిపారు. ఈ ఘోరం ఏందని చెప్పుకుందామంటే ఏసీలకే పరిమితం అయిన ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. అప్పుడప్పుడు ఇలా వచ్చి అలా ఫొటోలు దిగి వెళ్లిపోవడం వారికి పరిపాటుగా మారిందని దుయ్యబట్టారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి నెల రోజులు దాటుతున్నా ఇంకా కాంటాలు కాకపోవడంతో రైతులు పట్టణ మార్కెట్, దళారులకు అడ్డికిపావు సేరు చొప్పున అమ్ముకోవడానికి ధాన్యాన్ని తీసుకుపోతున్నట్లు చెప్పారు. మిల్లర్లు, అధికారులు లాలూచీ పడడం, మిలర్లకు కళ్లెం వేయకపోవడంతో మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారని, దీంతో తమ బతుకులు బజారు పాలువుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# మున్సిపాలిటీ అవినీతిపై బీజేపీ శ్రేణుల ధర్నా..!!

**మిర్యాలగూడ, మే 17 మహా :** మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో జరిగే అవినీతిపై పట్టణ బీజేపీ శ్రేణులు శనివారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడాతూ.... మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో అక్రమ కట్టడాల నిర్మాణంతో కనీసం డ్రైనేజీ నిర్వహణ దృష్టి సారించడం లేదని మండిపడ్డారు. ఇక్కడి ప్రజల నుంచి ప్రాపర్టీ టాక్స్ టార్గెట్ల ప్రకారం వసూలు చేసిన అధికార యంత్రాంగం... ప్రజల సమస్యలపై స్పందించని కమిషనర్ పై ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని ఆరోపించారు. ముఖ్య ప్రజా ప్రతినిధుల ఆదేశాలతో... నిబంధనలకు విరుద్ధంగా పనులను చేస్తున్న మున్సిపల్ కమిషనర్... చట్ట ప్రకారం పనులు చేయటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని... వీరిపై, సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులతో వేతనం అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్... ప్రజల సమస్యల పట్ల మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ వైఖరి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాసరావు, సీనియర్ లీడర్లు బంటు సైదులు, రేపాల పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్, సజ్జల నాగిరెడ్డి, సీతారాం రెడ్డి, బంటు యాదగిరి, జానకిరామ్ రెడ్డి, బీజేపీ వన్, టూ టౌన్ అధ్యక్షులు బంటుగిరి, పెద్దబోయిన వెంకటరమణ, ప్రధాన కార్యదర్శులు కొంగరి వెంకటరమణ, రాజిరెడ్డి, బొట్టు సోములు, చిల్లంచర్ల అభి, లక్ష్మారెడ్డి, నక్క రవి, వద్ది మల్లేష్, మోదల అశోక్, ఎంకే రెడ్డి, కే. యాదగిరి ఉన్నారు.



### గద్దర్ ఫిలిం అవార్డు జ్యూరీ మెంబర్‌గా

# మిర్యాలగూడ వాసి మధు..!!

**మిర్యాలగూడ, మే 17 మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గద్దర్ (పూర్వం నంది) ఫిలిం అవార్డ్స్ 2025 కమిటీలో జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి సీనియర్ జర్నలిస్టు వాకిటి మధును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా పని చేసి రిటైర్డు అయిన ఆయన రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు గా కూడ ఉన్నారు. మిర్యాలగూడ డివిజన్ లో 1979వరకు ఈనాడు దినపత్రిక విలేకరిగా పని చేసి హైదరాబాద్ ఎడిషన్ లో రిపోర్టర్, సబ్ ఎడిటర్ గా పని చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా చేరారు. ఉద్యోగ విరమణ అనంతరం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు. అవార్డు జ్యూరీ సభ్యులుగా మధు ఎంపిక పట్ల సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దిన్, రంగా శ్రీనివాస్, పలువురు హర్షం ప్రకటించారు...



# సుందరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి..!!

**మిర్యాలగూడ, మే 17 మహా:**

ఈనెల 19న మిర్యాలగూడ లో జరిగే సుందరయ్య 40 వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహిస్తున్నారు. స్థానిక సిపిఎం ఆఫీస్ నుండి ఈదులగూడెంలోని సుందరయ్య విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సిపిఎం కార్యాలయంలో వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు ముఖ్య కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, అయూబ్, బొచ్చు కోటిరెడ్డి, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# మల్లీశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలి..!!

## దళిత సంఘాల డిమాండ్..



**మిర్యాలగూడ , మే 17 మహా :** నిడమనూరు మండలం బొకమంతలపాడు గ్రామానికి చెందిన ధర్మవరపు మల్లేశ్వరీ కుటుంబానికి న్యాయం చేయాలని దళిత సంఘాలు అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది... శనివారం స్థానిక జ్యోతిరావు పూలే బిసి భవన్ లో జరిగిన దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడుతూ తక్షణమే మల్లేశ్వరి కేసులో నలుగురు నారెడ్డి ధనపాల్రెడ్డి, ఎడవెల్లి నరేంద్రరెడ్డి, కుక్కల మనిష, పొనసాని కావ్యలను తక్షణమే అరెస్టు చేయాలి, మల్లేశ్వరి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం అందించాలి, మల్లిశ్వరి కుటుంబానికి మూడెకరాల భూమి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఒక ఇల్లు ప్రభుత్వం ఇవ్వాలి, నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కు జైవీర్ రెడ్డి, బాధితులను పరామర్శించాలి కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాలను ఆమోదించారు. వెంటనే పరిష్కరించని యెడల దళిత సంఘాల అఖిలపక్షం ఆధ్వర్యంలో మల్లేశ్వర కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు భారీ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని తీర్మానం చేశారు. రౌండ్ సమావేశంలో బిఎల్ఎఫ్ నాయకులు వస్కుల మట్టయ్య, మాల మహానాడు నాయకులు తాళ్లపల్లి రవి, డిఎస్పి నాయకులు తలారి రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు మచ్చ కొండల్, కెవిపిఎస్ నాయకులు ఆర్.పరశురాములు బిఎస్పీ నాయకులు పుట్టల దినేష్, తరి ఎల్లయ్య, కోడి రెక్క మల్లయ్య, పోతుగంటి కాశి, ఎస్కె.గాలీబ్, జిల్లా రమేష్, మల్లేశ్వరి, తమ్ముడు ధర్మారపు శివకుమార్, పుట్టల నరేష్, కూరపాటి కోటేష్, దుబాస్ కొండల్ పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ చర నుండి రక్షణ కల్పించండి...!!

## పోలీసులను ఆశ్రయించిన రూపావత్ శివ..

**దామరచర్ల ,మే 17 మహా :** దామరచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపడతామంటూ కాంట్రాక్టర్ అవతారమెత్తిన మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు అక్రమాలకు పాల్పడ్డారని,కోట్ల రూపాయలు నొక్కేశారని, వాటిపై అధికారులకు ఫిర్యాదు చేసినందుకు నన్ను చంపేస్తామంటూ తీవ్రంగా బెదిరిస్తున్నారని, రక్షణ కల్పించాలంటూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రూపావత్ శివ శనివారం వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ...

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇల్లు, భూములు కోల్పోయిన 180మంది నిర్వాసిత రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద శాంతినగర్ సమీపంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. వాటి నిర్మాణం జరుపుతానంటూ కపూరతండాకు చెందిన మాజీ సర్పంచ్ భర్త రూపావత్ ఈశ్వర్, అతని కుమారుడు విజయ్ లు కాంట్రాక్టర్లుగా మారి లబ్ధిదారుల నుండి 5,400 రూపాయల చొప్పున 180మంది నుండి వసూలు చేశారని, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లులతో పాటు వాటిని చెల్లిస్తామంటూ బాండ్ పేపర్లు కూడా రాసిచ్చారన్నాడు. ఇంటి నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడిచినా పూర్తిస్థాయి ఐదు లక్షల బిల్లులు చెల్లించకపోగా, జీఎస్టీ కట్ అయిందంటూ ఒక్కో లబ్ధిదారు నుండి లక్ష నుండి లక్ష ఇరవై ఐదు వేలు నొక్కేశాడని ఆరోపించాడు. ఇలా 180 మంది లబ్ధిదారుల నుండి కోట్ల రూపాయలు అక్రమంగా వెనకేసుకున్నాడని, ఈ విషయంపై గ్రామస్తులతో కలిసి అనేక పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేసిన నాయకుల అండదండలతో అక్రమాలు బయటికి రాకుండా చేస్తున్నాడని ఆరోపించారు. ఇటీవల కలెక్టర్, సబ్ కలెక్టర్ లకు తిరిగి ఫిర్యాదు చేయడంతో తనను బెదిరించడంతోపాటు, రాత్రి ఇంటికి వచ్చే సమయంలో లారీతో గుద్దించి చంపేస్తామంటూ తీవ్రంగా హెచ్చరిస్తున్నారని, వారి బెదిరింపులకు భయపడి ఊర్లోకి వెళ్లాలంటేనే భయంగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు వారి నుండి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.



# ఇలా చేస్తే ఇంటి విలువ తగ్గుతుంది



**హైదరాబాద్‌లో ఓ హైరైజ్ అపార్ట్‌మెంటది. దాదాపు పదేళ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసి.. నివాసిత సంఘానికి అప్పగించేసింది నిర్మాణ సంస్థ. రెండు మూడేళ్లు బాగానే ఉన్నా.. ఆ తర్వాతే ఒకరిద్దరు ప్రతికూల సభ్యులతో నివాసిత సంఘం సర్వనాశనమైంది. పదేళ్ల క్రితం డెవలపర్ వసూలు చేసిన రూ.3.2 కోట్ల కార్పస్ ఫండ్.. ప్రస్తుతం వడ్డీతో సహా కలిపి రూ.4–5 కోట్ల వరకుంది. ఏం లాభం ప్రాజెక్ట్ నిర్వహణ చేసుకునే స్థితిలో అసోసియేషన్ లేదు. మధ్యలో ఓసారి కమ్యూనిటీ బాధ్యతలు చేపట్టేందుకు మహిళా సభ్యులు ధైర్యంగా ముందుకొస్తే.. వాళ్ల మీద లేనిపోని పోలీసు కేసులు పెట్టడంతో మనకొచ్చిన గొడవెందుకులే అని వాళ్లూ వెనుదిరిగారు. ఫలితంగా ఆ అపార్ట్‌మెంట్ రంగులు వెలిసి, రోడ్లు పాడైపోయి బోసిపోయింది. దీంతో ప్రస్తుతం అక్కడ అపార్ట్‌మెంట్ ధర చ.అ.కు రూ.5 వేలు ఉంటే.. ఈ ప్రాజెక్ట్‌లో మాత్రం రూ.3,500లకు మించి పలకట్లేదు.**

రెసిడెన్షియల్ అసోసియేషన్లలో ఒకరిద్దరు సభ్యులతో కలిగే నష్టాలకు ఇదొక ఉదాహరణ మాత్రమే. నగరంలోని కమ్యూనిటీ అసోసియేషన్ల లో 50 శాతం వరకు ఇలాంటివే ఉంటాయంటే ఆశ్చర్యం లేదు. వార్షిక నిర్వహణ బాధ్యత నివాసిత సంఘాలదే అన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరిస్తే.. తగ్గేది మనం ఉండే ఇంటి విలువే.

### ప్రతీది బిల్డరే చేయాలంటే ఎలా?

ప్రతి ఒక్కరూ కష్టపడినే సొమ్ముతోనే ఇల్లు కొనుక్కుంటారు. పండుగలకు, ప్రత్యేక సందర్భాలలో ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోమా? నాలుగైదేండ్లకు ఒకసారి రంగులు వేసుకోవటం, పగుళ్లు వచ్చినా, డ్రైనేజీ, బోర్, లిఫ్ట్ వంటి వాటిల్లో సమస్యలొస్తే రిపేరు చేసుకోమా? అలాగే అపార్ట్‌మెంట్లలో ఉండే వాళ్లూ అంతే అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి చేసుకోవాలే తప్ప.. ప్రాజెక్ట్‌లో ఏ నిర్వహణ పనులైనా బిల్డరే చేయించాలని పట్టుబడుతూ కూర్చుంటే పాడైపోయేది మీరు ఉండే ఇల్లేనని గుర్తుంచుకోండి. నిర్వహణ వ్యయాన్ని కార్పస్ ఫండ్ నుంచి ఖర్చు పెట్టుకోవాలే గానీ అన్నింటికీ బిల్డరే చేయాలని కూర్చుంటే మూర్ఖత్వమే అవుతుంది. ఎవరి ప్రాపర్టీ వాళ్లే కాపాడుకోవాలి.

### పైన పటారం.. లోన లొటారం..

'పైన పటారం లోన లొటారం' అన్న చందంగా.. భవనం బయట నుంచి చూస్తే రంగులు వెలిసి, రోడ్లు పాడైపోయి వికారంగా కనిపిస్తుంటుంది గానీ అదే అపార్ట్‌మెంట్ లోపలికి వెళ్లి చూస్తే మాత్రం అందమైన ఇంటీరియర్‌తో లగ్జరీగా బాగుంటుంది. అయినా ఏం లాభం బయటి నిర్మాణం అంద విహీనంగా కనిపిస్తుంటే ఇంటి విలువ తగ్గుతుంది. పాజిటివ్ మైండ్‌సెట్ ఉన్న సభ్యులనే ఎన్నుకొని ప్రాజెక్ట్‌ను అభివృద్ధి పరుచుకోవాలని పరిశ్రమ నిపుణులు సూచిస్తున్నారు.

### నివాసిత సంఘానికి సప్త సూత్రాలు!

- పాజిటివ్ మైండ్ ఉన్న వాళ్లనే అధ్యక్షులుగా ఎన్నుకోవాలి. నిర్వహణ కోసం వారిని ప్రోత్సహించాలి. వాళ్ల పనులకు అడ్డుపడుతూ, లోపాలను ఎంచకూడదు.
- ఇదేమీ వేతనం వచ్చే పదవి కాదు. సామాజిక సేవ లాంటిదే. అలాంటప్పుడు వాళ్ల పనులు వదిలేసి మన ప్రాజెక్ట్ బాగుండాలని, అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో ముందుకొస్తే లేనిపోని మాటలతో, అభాండాలను వేయకూడదు.
- ప్రతి అసోసియేషన్‌లో 2 శాతం నెగిటివ్ మైండ్‌సెట్ ఉన్న సభ్యులుంటారు. వాళ్లను వదిలేసి మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయాలను తీసుకోవాలి. ఒకరిద్దరు సభ్యుల చెప్పుడు మాటలు విని తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు.
- కమ్యూనిటీ అంతా ఒక కుటుంబంలా ఉంటే.. ఆనందం, ఆరోగ్యంతో పాటు బయటి వాళ్లలో కమ్యూనిటీ పట్ల మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. దీంతో ప్రాజెక్ట్ విలువ పెరుగుతుంది.
- పిల్లలు ఉంటే వీకెండ్స్, సెలవు రోజుల్లో ఆటలు, సాంస్కృతిక పోటీల వంటివి నిర్వహించాలి. పెద్దల కోసం తీర్థయాత్రలు, వన భోజనాల వంటివి ఏర్పాటు చేయాలి.
- రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలను క్రమం తప్పకుండా చెక్ చేపించాలి. పార్క్, గ్రీనరీ, లిఫ్ట్, జనరేటర్ వంటి వసతులను నిర్వహణ చేసుకోవాలి. ఇందుకోసం అయ్యే వ్యయాలను సభ్యులు అందరూ కలిసి పంచుకోవాలి.

# కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన



దేశంలో కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి. మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ .20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ .20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధి నాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

# జియో యూజర్లకు శుభవార్త

## రూ.100 రీచార్జ్‌తో ఎన్నో బెనిఫిట్స్!




భారతదేశంలో ఎక్కువ మంది వినియోగదారులతో అగ్రగామిగా ఉన్న టెలికాం ఆపరేటర్ రిలయన్స్ 'జియో'.. రూ.100 ప్లాన్‌లో రూ.299 విలువైన ఓటీటీ బెనిఫిట్స్ అందించే ఒక కొత్త ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఈ ప్లాన్ ముఖ్యంగా మొబైల్ లేదా టీవీలో స్ట్రీమింగ్ కంటెంట్‌ను ఆస్వాదించే వినియోగదారుల చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**రూ.100 ప్లాన్**

జియో కొత్తగా ప్రవేశపెట్టిన రూ.100 ప్లాన్.. సాధారణంగా రూ.299 ప్లాన్‌లో కనిపించే ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ 90 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. మొత్తం డేటా 5 జీబీ మాత్రమే. జియో సినిమా ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌లపై ఎక్కువ ఖర్చు చేయకుండా సినిమాలు, వెబ్ సిరీస్‌లు, స్పోర్ట్స్ వంటి వాటిని ఆస్వాదించాలనుకునే వారికి ఈ ప్లాన్ సరిపోతుంది.

**బేస్ ప్లాన్ రీఛార్జ్ తప్పనిసరి**

జియో వినియోగదారులు ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే.. 100 రూపాయల ప్లాన్ ద్వారా బెనిఫిట్స్ పొందాలంటే.. జియో నంబర్‌లో యాక్టివ్ బేస్ ప్లాన్ రీఛార్జ్ చేసుకుని ఉండాల్సిందే. బేస్ ప్లాన్ రీఛార్జ్ చేసుకోకుండా.. రూ. 100 రీఛార్జ్ ద్వారా ప్రయోజనాలను పొందలేరు.





# ఎపిటోరియా ఫార్మా ఆరో అస్త్ర కోర్సు ప్రారంభం

**హైదరాబాద్ :** ఔషధ రంగ దిగ్గజం అరబిందో ఫార్మా తమ అనుబంధ సంస్థ ఎపిటోరియా ద్వారా 'ఆరో అస్త్ర – పోస్ట్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికేషన్ ఇన్ లీడర్‌షిప్ (సీఎల్‌పీ)' ప్రోగ్రాంను ఆవిష్కరించింది. ఇందుకోసం హైదరాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీతో (ఐఎంటీహెచ్) జట్టు కట్టింది. ఈ కోర్సు ఆరు నెలల పాటు ఉంటుంది. ఆరు మాడ్యుల్స్ కింద 13 రోజుల పాటు క్లాస్‌రూమ్ సెషన్లు ఉంటాయి. స్వీయ, బృంద, వ్యాపార అభివృద్ధికి సహాయపడుతూ, వృత్తి నిపుణులను నాయకులుగా తీర్చిదిద్దడంపై ప్రధానంగా దృష్టి పెట్టే విధంగా ఈ కోర్సు ఉంటుందని అరబిందో ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యూఎన్‌బీ రాజు తెలిపారు.




# భారత్ దిశగా చైనా గూఢచార నౌక




న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్ర ఘటన అనంతరం భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ డ్రాగన్ దేశం కపటబుద్ధి మరోసారి బయట పెట్టుకుంది. ఆ దేశానికి చెందిన గూఢచార నౌక 'ద యాంగ్ యి హవో' భారత్ దిశగా వస్తోంది. ఈ విషయాన్ని డామియెన్ సిమోన్ అనే ఓపెన్‌సోర్స్ ఇంటెలిజెన్స్ నిపుణుడు తెలిపారు. చైనాకున్న గూఢచార నౌకల్లో ఇదొకటి. వీటిని పరిశోధన నౌకలని చైనా చెప్పుకుంటున్నప్పటికీ, వీటిని నిఘా నౌకలుగానే భారత్ తదితర దేశాలు పరిగణిస్తున్నాయి.

శాస్త్రీయ పరిశోధనలతో పాటు పౌర, సైనిక అవసరాలను తీర్చేలా వీటిని రూపొందించారు. సముద్ర జలాల్లో పరిశోధనలు, సముద్ర గర్భం మ్యాపింగ్, ఖనిజ, జీవ వనరుల అన్వేషణ పేరుతో సంచరించే ఈ నౌకలు క్షిపణుల గమనాన్ని ట్రాక్ చేయగలవు, సబ్‌మెరీన్ల కదలికలను పసిగట్టడం వంటివి చేయగలవు. తాజాగా, మలక్కా నుంచి బయలుదేరిన ఈ నౌక శ్రీలంక దక్షిణ తీరం దిశగా సాగుతున్నట్లు మ్యాప్‌ను బట్టి సిమోన్ విశ్లేషించారు.

ఈ నౌకతో ప్రమాదమేమంటే.. ఇందులో మనుషులతో అవసరం లేకుండా సముద్రం అడుగున సంచరిస్తూ నిఘా కార్యకలాపాలను నిర్వహించే వాహనాలుంటాయి. సముద్రం అడుగున మందుపాతరలు, ఇతర సైనిక కార్యకలాపాలను కనిపెట్టి మ్యాపింగ్ చేస్తాయి. భారత్‌లో క్షిపణి పరీక్షలు, ఇతర సైనిక కార్యకలాపాల సమయంలో చైనా నిఘా నౌకలు పొరుగుదేశాలకు చేరుకుని గూఢచర్యం చేయడం ఇటీవలి కాలంలో మామూలై పోయింది. గతేడాది ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అగ్ని-5ను ప్రయోగించిన సమయంలో చైనాకే చెందిన జియాంగ్ యాంగ్ హాంగ్ 01 అనే గూఢచర్య మన దేశ సమీపానికి వచ్చింది. ఒడిశాలోని బాలాసోర్ తీరం వెంబడి క్షిపణి పరీక్షలప్పుడు సైతం చైనా నిఘా నౌకలు తూర్పు తీరానికి సమీపంలోకి వచ్చినట్లు తెలిసింది. విశాఖ తీరంలోని సబ్‌మెరీన్లలోని అణు క్షిపణుల సిగ్నళ్లను సైతం ఇవి కనిపెట్టే అవకాశముందని సమాచారం.

# భారత్‌కు ద్రోహం.. పాక్‌కు గూఢచర్యం చేస్తున్న విద్యార్థి అరెస్ట్




**ఛండీగఢ్:** దేశ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటూ, పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తున్న విద్యార్థిని హర్యానా పోలీసులు అరెస్ట్ చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. వివరాల ప్రకారం.. నిందితుడు దేవేంద్ర సింగ్ ధిల్లాన్ హర్యానాలో పాటియాలలో ఉన్న ఖల్సా కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్నాడు. అయితే, మే 12న ధిల్లాన్.. తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. ఈ విషయం పోలీసులు దృష్టికి చేరడంతో.. కాలేజీకి వెళ్లి ఆరా తీశారు. అనంతరం, అతడిని పోలీసులు అరెస్టు చేశారు. దేవేంద్రసింగ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ దర్యాప్తునకు పంపించారు. ఈ క్రమంలో ధిల్లాన్ విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో భాగంగా.. ధిల్లాన్ గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాకిస్తాన్‌కు వెళ్లినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు తేలిపింది. ఈ మేరకు నిందితుడు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడు. దీంతో, డబ్బు లావాదేవీలకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దీనిపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల ఉత్తరప్రదేశ్ చెందిన రవీంద్రకుమార్‌కు సైతం ఇలాగే పోలీసులు అరెస్ట్ చేశారు. పాకిస్తాన్‌లోని ఐఎస్‌ఐకు గూఢచర్యం చేస్తున్న కారణంగా రవీంద్రకుమార్‌ను విచారిస్తున్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో మెకానిక్‌గా పనిచేస్తున్న రవీంద్రకుమార్ ఓ అమ్మాయితో హానీట్రాప్‌లో చిక్కి.. భారత సైన్యం ఆయుధాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్ అధికారులకు చేరవేశాడు. ఐఎస్ఐ సభ్యులతోనూ అతడు నేరుగా టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. దీంతో, అతడి అంశంలో మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు.

# తమిళ పాలిటిక్స్.. పార్టీ నేతలకు విజయ్ కీలక ఆదేశాలు



**చెన్నై:** పార్టీ పరంగా కమిటీలు, పదవుల భర్తీ ప్రక్రియలన్నీ ఈ నెలాఖరులోపు ముగించే విధంగా ముఖ్య నేతలకు తమిళగ వెట్రి కళగం నేత విజయ్ ఆదేశాలు ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలను జూన్ నుంచి విస్తృతం చేయడానికి సిద్ధమయ్యారు. పార్టీ ఏర్పాటుతో జిల్లాల కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీలను విజయ్ ప్రకటించిన విషయం తెలిసిందే. జిల్లాలో ముఖ్య పదవులన్నీ దాదాపుగా భర్తీ అయ్యాయి. ఇతర కమిటీలలో కొన్ని పదవుల భర్తీ కసరత్తులు జరుగుతున్నాయి. ఎన్నికలకు మరికొన్ని నెలలు ఉన్న దృష్ట్యా, ఇక ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యాచరణలో విజయ్ ఉన్నారు. ప్రస్తుతం విజయ్ నటిస్తున్న జననాయగన్ చిత్ర షూటింగ్ ఈనెలతో ముగియనున్నట్టు తెలిసింది. ఆ తర్వాత జూన్ మొదటి వారం నుంచి విజయ్ పూర్తిస్థాయి రాజకీయ నాయకుడిగా ప్రజల్లో ఉండబోతున్నారు. ఇందులో భాగంగా విజయ్ పర్యటనలకు సంబంధించి గత రెండు రోజులుగా చెన్నైలో జిల్లాల కార్యదర్శుల సమావేశం విస్తృతంగా సాగుతోంది. పార్టీ ప్రధాన కార్యదర్శి భుస్సీ ఆనంద్ పర్యవేక్షణలో ఈ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్టీ పరంగా అన్ని ప్రక్రియలను, పదవుల భర్తీని ఈ నెలాఖరులోపు ముగించాలని విజయ్ ఆదేశాలు ఇవ్వడం గమనార్హం. జూన్ నుంచి ఆయన పూర్తి స్థాయిలో ప్రజల్లో ఉండబోతున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ సైతం సిద్ధమవుతోంది.



# పాక్‌కు భారత్ చెక్..

## ఏడుగురు ఎంపీలతో దౌత్య యుద్ధం!

ఢిల్లీ: ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాకిస్తాన్ తీరు ఎండగట్టేందుకు భారత్ పక్కా ప్లాన్‌తో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈ మేరకు ప్రతినిధుల బృందాలకు సంబంధించిన వివరాలను కేంద్రం శనివారం వెల్లడించింది. అఖిలపక్ష ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను కేంద్రం ప్రకటించింది. వీరిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), సుప్రియా సూలే (ఎన్సీపీ ఎస్పీ), కనిమొళి (డీఎంకే), రవిశంకర్ ప్రసాద్(బీజేపీ), బైజయంత్ పాండా (బీజేపీ) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), శ్రీకాంత్ శిందే (శివసేన) విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరంతా.. మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటి వారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని దేశాలు, ఇతర కీలక దేశాలను అఖిలపక్ష బృందం సందర్శించనుంది. ఉగ్రవాదం అణిచివేతకు భారత్ అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానాన్ని అఖిలపక్ష నేతలు వివరించనున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాన్ని వ్యతిరేకించాల్సిందే అనేది భారత విధానమని చెప్పనున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ ఏకతాటిపై నిలబడిందని సందేశం ఇచ్చేందుకు అఖిలపక్షం ఏర్పాటైంది.

ఉగ్రవాద కార్యకలాపాలకు పాక్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్ (Operation Sindoor)తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్తాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించనుంది. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనుంది. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాక్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ ఇవ్వనుంది. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని ఆధారాలు చూపించనున్నారు.

### కాంగ్రెస్ లిస్టులో నో శశిథరూర్.. చివరకు ట్విస్ట్..

**ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదే రోజున హస్తం పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ లిస్ట్‌లో థరూర్ పేరు లేదు. అయితే ఈ రోజు కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు దక్కింది.**

# చికెన్ లెగ్స్..

## అగ్గిపుల్ల అని బాడీ షేమింగ్ చేశారు : హీరోయిన్



సినిమా తారలు కూడా మనుషులే. వాళ్లకి మనసు ఉంటుంది. వాళ్లపై ఇష్టం వచ్చినట్లుగా కామెంట్ చేస్తే ఆ మనసు బాధపడుతుంది. కానీ కొంతమంది మాత్రం ఇవేవి పట్టించుకోకుండా.. హీరోయిన్లపై ఇష్ట వచ్చినట్లుగా కామెంట్ చేస్తుంటారు. ముఖ్యంగా వాళ్ల శరీర సౌష్ఠవంపై రకరకాలుగా మాట్లాడుతుంటారు. ఇవన్ని తట్టుకొని నిలబడితేనే మనం మన కెరీర్‌లో విజయం సాధిస్తాం అని చెబుతోంది బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే

2019లో విడుదలైన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' చిత్రం ద్వారా వెండితెర ఎంట్రీ ఇచ్చిన ఈ భామ..తొలి చిత్రంతోనే తనదైన నటనతో ఆకట్టుకుంది. రాకీ ఔర్ రాణి కియా ప్రేమ్ కహానీ, పతి పత్నీ ఔర్ వో, ఖాలీ పీలీ, గెహ్రైయాన్, డ్రీమ్ గర్ల్ 2, ఖో గయే హమ్ కహాన్, బాడ్ న్యూజ్, ఖేల్ ఖేల్ మే, సీటీఆర్ఎల్ చిత్రాలలో స్టార్ హీరోయిన్‌గా మారింది. అయితే తన కెరీర్ తొలినాళ్లలో చాలా మంది హీరోయిన్లలానే తాను కూడా బాడీ షేమింగ్‌కు గురయ్యాయని చెబుతోంది అనన్య.

తాజాగా ఆమె ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నేను 1819 ఏళ్ల వయసులో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాను. ఆ సమయంలో నేను చాలా సన్నగా ఉన్నాను. దీంతో చాలా మంది నా శరీరంపై కామెంట్స్ చేశారు. కోడీ కాళ్లు.. అగ్గిపుల్లలా ఉన్నావంటూ నా బాడీపై విమర్శలు చేసేవారు. నీ శరీరం సరైన ఆకారంలో లేదనే కామెంట్స్ కూడా చేశారు. ఇప్పుడు నా శరీరం సహజంగానే మారుతుంటే.. 'ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంది' అంటున్నారు. మనం(మహిళలు) ఏ విధంగా ఉన్నా ఈ విమర్శలు తప్పవు. వాటిని పట్టించుకోకుండా మన పని మనం చేసూకుంటూ పోతేనే విజయం సాధిస్తాం'అని అనన్య చెప్పుకొచ్చింది.

# సినిమాలు, రేసింగ్.. హీరో అజిత్ కీలక నిర్ణయం!




కోలీవుడ్ స్టార్ హీరో అజిత్(Ajith)కి రేసింగ్ అంటే ఎంత ఇష్టం అందరికి తెలిసిందే. రేజింగ్‌లో పాల్గొని ఇప్పటికే పలుమార్లు ప్రమాదానికి గురైనా కూడా ఆయన దాన్ని వదలడం లేదు. సినిమాల కంటే రేసింగే ఎక్కువ ఇష్టమని గతంలో చాలా సార్లు చెప్పారు. అంతేకాదు తాను యాక్సిడెంటల్ హీరో అని కూడా చెప్పుకుంటారు. ఒకనొక దశలో సినిమాలకు గుడ్‌బై చెప్పి పూర్తి స్థాయిలో రేసింగ్‌పై ఫోకస్ పెట్టబోతున్నట్లు వార్తలు కూడా వినిపించాయి. తాజాగా దీనిపై అజిత్ క్లారిటీ ఇచ్చాడు. సినిమాలు చేస్తూనే రేసింగ్‌లో పాల్గొంటానని, ఒకటి చేసేటప్పుడు మరోకదానికి బ్రేక్ ఇస్తానని చెప్పుకొచ్చాడు. 'రేసింగ్ అంటే నాకు చాలా ఇష్టం. ఇందులో పాల్గొనాలంటే చాలా ఫిట్‌గా ఉండాలి. సినిమాలు చేస్తూ రేసింగ్‌లో పాల్గొనడం చాలా కష్టమైన పని. కార్ల రేస్‌పై దృష్టిపెట్టినప్పుడు ముందు శారీరకంగా మారాలి. అందుకే సైక్లింగ్, స్విమ్మింగ్‌తో పాటు డైట్ ఫాలో అవుతా. గత ఎనిమిది నెలల్లో దాదాపు 42 కిలోల బరువు తగ్గాను. ఇలాంటి సమయంలో మళ్లీ సినిమాలు చేస్తే దానికి పూర్తి న్యాయం చేయలేకపోతున్నాను. అందుకే ఓ నిర్ణయం తీసుకున్నాను. ఇకపై రేసింగ్ సీజన్ ఉన్నప్పుడు సినిమాలకు కాస్త దూరంగా ఉంటా'అని ఆయన అన్నారు. ఇక రేసింగ్ సమయంలో ఆయనకు జరిగిన ప్రమాదాల గురించి మాట్లాడుతూ.. 'సినిమాల్లో స్టంట్స్ చేసేటప్పుడు నాకు చాలా దెబ్బలు తగిలాయి.ఎన్నో సర్జరీలు జరిగాయి. అలా అని యాక్షన్ సినిమాలు వదిలేయలేం కదా? అదే విధంగా ప్రమాదాలు జరిగాయని రేసింగ్‌కు దూరం కాలేను. నా దృష్టిలో రెండు ఒక్కటే' అన్నారు. ఇక సినిమాల విషయాలకొస్తే.. ఇటీవల గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు అజిత్. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం రూ.200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.త్వరలోనే తన 64వ సినిమా ప్రారంభం కాబోతుంది. దర్శకుడు ఎవరనేది ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు. కానీ ధనుష్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది నవంబర్‌లో షూటింగ్ ప్రారంభం కానుంది.

# ట్రైలర్ అదిరింది.. ఈసారి హిట్ గ్యారంటీనా?




తమిళ స్టార్ హీరో కమల్ హాసన్.. దాదాపు 36 సంవత్సరాల తర్వాత స్టార్ డైరెక్టర్ మణిరత్నంతో కలిసి పనిచేశాడు. అదే 'థగ్ లైఫ్' సినిమా. జూన్ 5న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టగా.. తాజాగా తెలుగు, తమిళ ట్రైలర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తే ఇదో గ్యాంగ్ స్టర్ డ్రామా అని క్లారిటీ వచ్చేసింది. కమల్ హాసన్ గ్యాంగ్ స్టర్ కాగా.. అతడి దగ్గర శింబు పెరిగి పెద్దవాడవుతాడు. కానీ పెద్దయ్యాక కమల్ శింబు మధ్య గ్యాప్ వస్తుంది. కొన్నాళ్ల పాటు కనిపించకుండా పోయిన కమల్.. తిరిగొస్తే ఏం జరిగింది? అనేదే స్టోరీలా అనిపిస్తుంది.

ఇందులో కమల్ హాసన్ కి జోడీగా అభిరామి, త్రిష నటించారు. శింబు సరసన సన్య మల్హోత్రా చేసింది. వీళ్లు కాకుండా ఐశ్వర్య లక్ష్మీ, జోజూ జార్జ్, నాజర్, గౌతమ్ కార్తీక్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించాడు. ట్రైలర్ చూస్తే మంచి రిచ్ గా ఉంది. చూస్తుంటే 'విక్రమ్'లా కమల్ మరో హిట్ కొడతాడనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## క్రీడా వార్తలు | SPORTS NEWS

# ఆర్సీబీతో మ్యాచ్ రద్దు.. ప్లే ఆఫ్స్ రేసు నుంచి కేకేఆర్ ఔట్



ఐపీఎల్2025 పున ప్రారంభానికి వరుణుడు ఆటంకం కలిగించాడు. ఈ మెగా టోర్నీలో భాగంగా చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఎడతెరిపి లేకుండా వర్షం కురువడంతో టాస్ పడకుండానే మ్యాచ్‌ను అంపైర్‌లు రద్దు చేశారు. ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. దీంతో కేకేఆర్ ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరయ్యాయి. ప్లే ఆఫ్స్ రేసులో కేకేఆర్ నిలవాలంటే ఆర్సీబీపై కచ్చితంగా గెలవాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఏకంగా మ్యాచ్ రద్దు కావడంతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి కోల్‌కతా నిష్క్రమించింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు 13 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ 12 పాయింట్లతో టోర్నీ నుంచి ఇంటిముఖం పట్టింది. మరోవైపు ఆర్సీబీ ఖాతాలో ఒక్క పాయింట్ చేరింది. ఆర్సీబీ 17 పాయింట్లతో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ప్లే ఆఫ్స్ చెరేందుకు బెంగళూరు జట్టు అడుగు దూరంలో నిలిచింది. చివరి రెండు మ్యాచ్‌ల్లో ఆర్సీబీ ఒక దాంట్లో గెలిచినా చాలు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది. ఒకవేళ ఓడినా కూడా ఆర్సీబీకి ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశముంటుంది. అయితే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.



# ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్

## ఫారన్ ప్లేయర్లకు శ్రేయస్ కౌంటర్?

భారత్‌పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తల కారణంగా వాయిదా పడిన ఐపీఎల్2025 సీజన్ తిరిగి శనివారం నుంచి ప్రారంభం కానుంది. చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్‌తో ఈ క్యాష్ రిచ్ లీగ్ సీజన్ రీ స్టార్ట్ కానుంది. అయితే ఈ టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు చాలా మంది విదేశీ ఆటగాళ్లు దూరమయ్యారు. ఈ ఏడాది సీజన్ వారం రోజుల పాటు వాయిదా పడడంతో ఫారన్ ప్లేయర్లు తమ స్వదేశాలకు వెళ్లిపోయారు. ఈ క్రమంలో స్వదేశానికి వెళ్లిపోయిన ఆటగాళ్లలో కొంత మంది తిరిగి భారత్‌కు రావడానికి నిరాకరించారు. కొంతమంది జాతీయ విధుల కారణంగా దూరంగా ఉంటే, మరి కొంతమంది వ్యక్తిగత కారణాల వల్ల ఐపీఎల్‌లో పాల్గొనేందుకు తిరిగి రాలేదు. సౌతాఫ్రికాకు చెందిన ఆటగాళ్లు భారత్‌కు వచ్చినప్పటికి ప్లే ఆఫ్స్‌కు మాత్రం అందుబాటులో ఉండేది అనుమానమే. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ షేర్ చేసిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.

## ఆ వీడియోలో ఏముందంటే?

ఐపీఎల్-2025 సెకెండ్ లెగ్ కోసం జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, జోష్ హేజిల్‌వుడ్, మార్కో జాన్సెన్ వంటి ఆటగాళ్లు తిరిగి వస్తారా? లేదా అని ఇద్దరు వ్యక్తులు సీరియస్‌గా చర్చించుకుంటారు. ఆ సమయంలో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జోక్యం చేసుకుని.. "మీరు మాట్లాడుకుంటున్న వాళ్లంతా నిజంగా టాలెంటెడ్ క్రికెటర్లే. కానీ ఇది 'ఇండియన్' ప్రీమియర్ లీగ్ అని గుర్తుపెట్టుకోండి అని చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోతాడు. ఐపీఎల్ కొనసాగడానికి ఫారన్ ప్లేయర్స్ వస్తానే కాదు, ఇండియన్ ప్లేయర్స్ ఉంటే చాలు అని ఉద్దేశంతో అయ్యర్ అన్నాడు.



# ఆర్సీబీ ఫైనల్‌కు వెళ్తే భారత్‌కు వస్తా

## ఏబీ డివిలియర్స్

ఐపీఎల్2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది. గత రెండు మూడు సీజన్‌లతో పోలిస్తే ఈ ఏడాది మాత్రం ఆర్సీబీ అందరి అంచనాలకు భిన్నంగా వరుస విజయాలతో దూసుకుపోతుంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో పాటిదార్ సేన దుమ్ములేపుతోంది. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లి, ఫిల్ సాల్ట్, టిమ్ డేవిడ్, పాటిదార్ చెలరేగుతుంటే.. బౌలింగ్‌లో జోష్ హాజిల్‌వుడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్ వంటి వారు అదరగొడుతున్నారు. ఈ క్రమంలో బెంగళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరేందుకు అడుగు దూరంలో నిలిచింది. ఈ ఏడాది సీజన్‌లో ఆర్సీబీకి ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఇందులో ఒక మ్యాచ్‌లో గెలిచినా చాలు ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్, ఆర్సీబీ దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఆసక్తికర ప్రకటన చేశాడు. ఈ ఏడాది సీజన్‌లో ఆర్సీబీ ఫైనల్స్‌కు చేరుకుంటే తను ఆ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు భారత్‌కు వస్తానని డివిలియర్స్ వాగ్ధానం చేశాడు. "ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకుంటే, నేను ఆ స్టేడియంలో కచ్చితంగా ఉంటాను. విరాట్ కోహ్లితో కలిసి ఐపీఎల్ ట్రోఫీని అందుకోవడం కంటే నాకు గొప్ప అనుభూతి అంటూ మరొకటి ఉండదు. ఆర్సీబీ చాలా ఏళ్లుగా ఐపీఎల్ టైటిల్ కోసం ప్రయత్నిస్తోంది" అంటూ డివిలియర్స్ ఓ వీడియో రిలీజ్ చేశాడు. కాగా ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసిన ఏబీ డివిలియర్స్.. 2011లో ఏబీ డివిలియర్స్ ఆర్సీబీ జట్టులో చేరాడు. ఆ తర్వాత రిటైర్ అయ్యే వరకు 11 సీజన్ల పాటు ఈ ఫ్రాంచైజీకి ప్రాతినిధ్యం వహించాడు. విరాట్ కోహ్లికి, ఏబీడీకి మంచి స్నేహ బంధం ఉంది.

# ఐపీఎల్ రీస్టార్ట్.. కేఎల్ రాహుల్‌కు ప్రమోషన్?



భారత్‌పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా మధ్యలోనే ఆగిపోయిన ఐపీఎల్2025 సీజన్ తిరిగి ప్రారంభానికి సిద్ధమైంది. శనివారం(మే 17) చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగనున్న మ్యాచ్‌తో ఈ ఏడాది సీజన్ పునఃప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ మెనెజ్‌మెంట్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో అగ్రస్థానానికి ప్రమోట్ చేయాలని ఢిల్లీ మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఢిల్లీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 13 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉంది. ఈ మూడు మ్యాచ్‌లలో అక్షర్ పటేల్ నేతృత్వంలోని ఢిల్లీ జట్టు విజయం సాధిస్తే.. ఎటువంటి సమీకరాణాలు లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖారారు చేసుకుంటుంది. ఈ క్రమంలో రాహుల్‌ను ఓపెనర్‌గా పంపాలని హెడ్ కోచ్ హేమంగ్ బదాని, మెంటార్ కెవిన్ పీటర్సన్ నిర్ణయం తీసుకున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా తమ కథనంలో పేర్కొంది. మిగిలిన మూడు మ్యాచ్‌లలో ఫాఫ్ డుప్లెసిస్‌తో కలిసి ఢిల్లీ ఇన్నింగ్స్‌ను రాహుల్ ప్రారంభించే అవకాశముంది. ఈ ఏడాది సీజన్‌లో రాహుల్ 10 మ్యాచ్‌లలో ఆడాడు. కేవలం ఒక్క మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన రాహుల్.. రెండు సార్లు మూడో స్థానంలో, మిగిలిన మ్యాచ్‌లలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆరంభ మ్యాచ్‌లలో ఢిల్లీ ఇన్నింగ్స్‌ను జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్, డుప్లెసిస్ ప్రారంభించారు. ఆ తర్వాత ఫ్రెజర్ మెక్ గర్క్‌ను పేలవ ఫామ్ కారణంగా ఢిల్లీ మెనెజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో అతడి స్థానంలో అభిషేక్ పోరెల్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. అయితే డుప్లెసిస్ గాయం బారిన పడడంతో కరుణ్ నాయర్ కూడా ఓపెనర్‌గా వచ్చాడు. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీకి ఓపెనర్లు మాత్రం మంచి ఆరంభాన్ని అందించలేకపోయారు. ఇప్పుడు రాహులైనా ఢిల్లీకి మంచి ఆరంభాలను అందిస్తాడో లేదో వేచి చూడాలి. ఢిల్లీ క్యాపిటల్స్ తమ తదుపరి మ్యాచ్‌లో మే 18న గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com